


# యువతతో పర్యాటక రంగానికి కొత్త ఊపు


కలెక్టర్ అనురాగ్ జయంతి

2లో...

నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 19, మే 2026 16 పేజీలు











# కొనేదాక.. కొట్లాడుతాం

## రైతన్న గోస పట్టించుకోని ప్రభుత్వం

**బీబీనగర్, ప్రభాతవార్త :** పంటల కొనుగోలు జాప్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా కాంటా కోసం నిరీక్షణలోనే రైతులు అరిగోస పడుతున్న నేపథ్యంలో... సర్కారు మెడలు వంచేందుకు టిఆర్ఎస్ సిద్ధమైనది. సోమవారం గులాబీ నేతలు కొనుగోలు కేంద్రాలకు తరలారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇందులో ఉన్నారు. రైతుల అవస్థలను ప్రత్యక్షంగా చూశారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోగా పంట కొనుగోలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.

- ధాన్యం కొనుగోలులో జాప్యంపై బీఆర్ఎస్ ఆగ్రహం
- కొనుగోలు కేంద్రాల్లో పర్యటించిన బీఆర్ఎస్ నేతలు
- రైతు గోడు విన్న నాయకులు
- ముందుకు సాగని కొనుగోళ్లపై రైతుల కన్నెర్ర

మండల వ్యాప్తంగా అన్నదాతలు హరిగోసపడుతున్నారని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్య కారణంగా పెద్ద ఎత్తున రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మక్త అనంతారం, వెంకిర్యాల, రాఘవాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండున్నరేండ్లుగా రైతుల కన్నీటి గోసను పట్టించుకున్న నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనాలని డిమాండ్ చేశారు. రోజుల తరబడి కుప్పల వద్ద కాపు కాసి అలసి

2లో..





# ప్రచండ భానుడు

- పెరిగిన ఉష్ణోగ్రతలు
- ఉక్కపోతతో అల్లాడుతున్న జనం
- మరో నాలుగు రోజులు నిప్పుల కొలిమి
- అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు
- గృహాలకే పరిమితమైన జనం
- రోహిణి కార్తెను తలచుకొని ఆందోళన
- జూన్ మొదటి వారంలో తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

సూర్యుడు సుర్రుమంటున్నాడు. ప్రచండ బానుడి ప్రతాపానికి జన జీవనానికి ఇబ్బంది కలుగుతుంది. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నిప్పుల కొలిమి ని తలపిస్తుంది. మరో నాలుగైదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న నాలుగు రోజులు 45 డిగ్రీల సెల్సి యస్ కు పైగా ఉష్ణోగ్రతలు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలలో తీవ్ర వడగాలులు కూడా విస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే అక్కడక్కడ అకాల వర్షాలు కురుస్తున్నాయి. అయినప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గలేదు.

2వ పేజీలో..

## సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలు..

# బేఖాతర్

- నిర్ధారణ కాని రైస్ మిల్లుల జాబితా..
- జనగామకు తరలని ధాన్యం
- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న బస్తాలు
- అరిగోసలు పడుతున్న అన్నదాతలు..
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, జనగామ జిల్లాకు తరలించాల్సిన వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలనే విడిచి వెళ్లకపోవడంతో రైతాంగం ఆందోళనలో మునిగిపోయింది. వర్షాకాలం సమీపిస్తున్న వేళ కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలు గుట్టలుగా పేరుకుపోవడం రైతుల్లో ఆవేదనను రగిలిస్తోంది.



2వ పేజీలో..

# తుమ్మలపెనపహాడ్‌లో దారుణం

- ఆస్తి కోసం అక్కను హత్య చేసిన తమ్ముడు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ నరసింహ

**సూర్యాపేట, మే18, ప్రభాతవార్త:** ఆత్మకూరు(ఎస్) మండల పరిధిలోని తుమ్మలపెనపహాడ్ గ్రామంలో భూ వివాదం ఓ మహిళ ప్రాణాలను బలితీసుకుంది. సొంత అక్కను ఆస్తి కోసం తమ్ముడు హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన సురుగి అంజమ్మ



2వ పేజీలో..

## కొనేదాకా కొట్లాడుతాం

### మొదటి పేజీ తరువాయి..

రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రైతులకు ఏదో చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు కన్నెత్తి చూడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వందల కొలది కుప్పలు ఉన్న పదుల సంఖ్యలో ధాన్యం కొనుగోలు జరిపారని, ఇంకా ధాన్యం కొనుగోలు జరగకపోతే వర్షాలు పడితే రైతులు తీరా నిండా మునిగిపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదే నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పంటలను అమ్ముకోవడానికి రైతులు హరిగోశపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గింజను కొనే వరకు బీఆర్ఎస్ రైతులకు అండగా ఉండి పోరాటం కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్ల రైతును అరిగోస పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కొనుగోలు వేగవంతం చేసి పూర్తి చేసే వరకు వదిలేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్ల గారి శ్రీనివాస్, పిట్టల అశోక్, మంచాల రవికుమార్, అరిగే సుదర్శన్, సంకూరి నాగరాజు, కనక బోయిన గోపాల్, గుదే శ్రీశైలం, జక్కి నగేష్, పృధ్వి, కుశంగల మురళి, అశోక్, బస్వరాజు తదితరులు ఉన్నారు...

**కొనుగోలు వేగవంతం చేయాలి: సిపిఎం**

మండలంలోని నెమురగోముల, జమీలాపేట, రాయరావుపేట, జియా పల్లి,మీది తండా గ్రామాలు కలిపి ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు కష్టపడి స్పందించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువచేసి దాదాపు నెలరోజులు పూర్తికావస్తున్న 205 మంది రైతుల సుమారు ఎనిమిది వేల క్వింటాల ధాన్యం నిల్వ ఉన్నప్పటికీని అధికారులు తూకం వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తరుగు, తేమ పేరుతో రైతుల నుండి సుమారు నాలుగు కిలోల వరకు ధాన్యాన్ని దోచుకుంటున్నారని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో కొనుగోలు కేంద్రంలోని నిలువ ఉన్న ధాన్యం తడిస్తే రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటివరకు కేవలం ఐదు లారీల లోడ్లు మాత్రమే తరలించారని, నిలువ ఉన్న ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్ర రెడ్డి, బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు... లారీల కొరత తీర్చాలని కలెక్టర్ కు వినతిమండలంలోని చిన్న రావులపల్లి, రాముని గుండ్ల తండా, ఎర్రబెట్టు తండా, మగ్దుంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత లేకుండా చూడాలని మాజీ వైస్ ఎంపీపీ గోరుగంటి బాలచందర్ సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిలువలు అధికంగా ఉన్నాయని, లారీలు రాకపోవడంతో రైతులు నుండి ధాన్యం కొనుగోలు జరపడం లేదని తెలిపారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## ప్రచండ భానుడు

### మొదటి పేజీ తరువాయి..

మరో వారం రోజులు ఎండలు మండే అవ కాశం ఉండడంతో అత్యవసరమైతేనే బయటికి రావాలని వాతావరణ శాఖ ప్రజలకు సూచిం చింది. తీవ్ర ఎండ, ఉబ్బ తో పాటు వడగాలులు వీచనున్నందున ఆరోగ్యం పై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ప్రజలు జాగ్రత్త వహిస్తు న్నారు. మధ్యాహ్న సమయంలో ఎండలో ప్రయాణిస్తే, తిరిగితే ఎండదెబ్బ సోకడంతో పాటు వాంతులు విరోచనాలు అయ్యే అవకాశం ఉన్నందున గృహాలకే పరిమితం కావాలని వాతావరణ శాఖ పేర్కొంది. ఉబ్బ కూడా తీవ్ర రూపం దాల్చింది. కూలర్లు, ఏసీలు, ఫ్యాన్లు వేసుకుంటే ఉక్కపోత నుండి ఉపశమనం కలవడం లేదు. లావుగా ఉన్నవారు ఉబ్బతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీంతో వారు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రోహిణి కార్తె ఈనెల 25న ప్రారంభం కానుంది. రోహిణి కార్తె లో ఎండ తీవ్రత మరింత పెరుగుతుంది. రానున్న నాలుగైదు రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి. ఆ తర్వాత రోహిణి కార్తె ప్రవేశంతో ఎండ తీవ్రత తగ్గే అవకాశం కలగడం లేదు. మే 26 నుంచి 15 రోజుల పాటు రోహిణి కార్తె ఉంటుంది. ఆ తర్వాత మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. ఈ లోపు నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి వర్షాలు కురిసి వాతా వరణం చల్లబడుతుంది. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు అండమాన్ ను తాకాయి. ఈనెల 26న కేరళ రాష్ట్రాన్ని ఋతుపవనాలు తాకుతాయని వాతావరణ శాఖ తెలిపింది. జూన్ మొదటి వారంలో తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు తాగితే వర్షాలు కురిసి వాతావరణం చల్లబడుతుంది. అంతవరకు ఎండ తీవ్రతతో జనం ఇబ్బందులు పడక తప్పదు. రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ఎండ తీవ్రత పెరుగుతున్న కొద్దీ విద్యుత్ వినియోగం కూడా అదే స్థాయిలో పెరుగుతూ వస్తుంది. సాయంత్రం ఐదు గంటల తర్వాతనే జనం ప్రయాణించేందుకు మొగ్గుచూపుతున్నారు. ఉదయం మాత్రం 10 గంటల లోపే ప్రయాణా లను ముగించుకుంటున్నారు. ప్రస్తుతము శుభ కార్యాలు లేకపోవడంతో హడావుడి తగ్గింది. శుభ కార్యాలు ఉన్నట్లయితే ఎండవేయడమేకి ఇబ్బందులు పడక తప్పదు. శుభ కార్యాలకు కొంత విరామం రావడంతో ప్రయాణాలు తగ్గు ముఖం పట్టాయి. చెరువుల్లో, బావుల్లో నీటిమట్టం తగ్గింది. ఉపాధి కూలీలు కూడా ఉదయాన్నే పనులకు వెళ్తున్నారు. ఎండ దెబ్బ సోకకుండా కూలీలకు పనుల వద్ద తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందజేస్తున్నారు. ఎండ దెబ్బ నుంచి ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా వరి కొయ్యలకు రైతులు నిప్పులు పెడుతున్నారు.

దీంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒకచోట వరి కొయ్యలకు నిప్పులు పెట్టడంతో మంటలు వ్యాపించి వ్యవసాయ భూములు ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయి. దీంతో వివాదాలు పోలీస్ స్టేషన్ దాకా చేరుకుంటున్నాయి. వరి కోయ్యలకు నిప్పులు పెట్టడంతో రైతులకు నష్టం వాటిల్లుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు రైతులకు అవగాహన కూడా కల్పిస్తున్నారు. వరి కొయ్యలకు నిప్పులు పెడితే జరిగే నష్టాన్ని వివరిస్తున్నప్పటికీ రైతులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పోలీస్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాలలో రైతులు వరి కొయ్యలకు నిప్పులు పెట్టకుండా అవగాహన కల్పించే చర్యలను అధికారులు మరింత ముమ్మరం చేశారు. నిప్పులు పెట్టిన సమయంలో గాలులు వీస్తుండడంతో సమస్య తీవ్రమవుతోంది. ఏది ఏమైనప్పటికీ ఈసారి ఎండ తీవ్రత జనజీవనాన్ని స్తంభింప చేస్తుంది.

## సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలు బేఖాతర్

### మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో కమి షనర్ స్టీఫెన్ రవీంద్ర తక్షణమే స్పందించి జన గామ జిల్లా పరిధిలోని రైస్ మిల్లులకు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సుమారు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆ ఆదేశాలు వెలువడి వారం రోజులు గడిచినా ఇప్పటివరకు సంబంధిత రైస్ మిల్లుల పూర్తి జాబితా జిల్లా అధికారులకు అందలేదు. దీంతో ధాన్యం ఎగుమతి ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రాల్లో ఆందోళనకర దృశ్యాలు... జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యం తూకం వేసి రోజులు గడుస్తున్నా లారీల్లో లోడింగ్ జరగక బస్తాలు కేంద్రాల వద్దనే పేరుకుపోతున్నాయి. అనేక కేంద్రాల్లో బస్తాలను నిల్వ చేసేందుకు తగిన షెడ్లు లేకపోవడంతో బహిరంగ ప్రదేశాల్లోనే నిల్వ చేస్తున్నారు. పగటి ఎండలు, రాత్రి తేమతో ధాన్యం నాణ్యత దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని గ్రామాల్లో రైతులు రాత్రి వేళల్లో కూడా కేంద్రాల వద్దే గస్తీ కాస్తూ తమ ధాన్యాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఎలుకలు, పక్షులు, ఆకస్మిక గాలివానలతో ధాన్యం నష్టపోతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**తూకం వేసారు.. కానీ లారీ రాలేదు...**

కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితి రోజురోజుకూ క్లిష్టంగా మారుతోంది. రైతుల ప్రకారం తూకం ప్రక్రియ పూర్తయి టోకెన్లు ఇచ్చినా ధాన్యం తరలింపుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో వారాల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. బ్యాంకు రుణాలు, కౌలు చెల్లింపులు, విత్తనాల కొనుగోళ్ల కోసం డబ్బులు అవసరమైన సమయంలో ధాన్యం నిలిచిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. జనగామ మిల్లులపై ఆధారపడిన యంత్రాంగం... యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానికంగా అందుబాటులో ఉన్న రైస్ మిల్లుల సామర్థం పరిమితంగా ఉండటంతో అధికారులు ఇతర జిల్లాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇందులో భాగంగా జనగామ జిల్లాకు భారీగా ధాన్యం కేటాయింపు జరిగినప్పటికీ మిల్లుల ఖరారు ఆలస్యం కావడం మొత్తం వ్యవస్థను ప్రభావితం చేస్తోంది. మిల్లుల ఎంపిక, సామర్థ్య నిర్ధారణ, రవాణా అనుమతుల విషయంలో సమన్వయ లోపమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. జిల్లాల మధ్య పరస్పర సమాచార లోపం కూడా సమస్యను మరింత జటిలం చేస్తోందని అధికారులు అంగీకరిస్తున్నారు.ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు...సమస్య తీవ్రత దృష్ట్యా జిల్లా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించారు. జిల్లా పరిధిలో తాత్కాలిక ఇంటర్మీడియట్ గోదాములు ఏర్పాటు చేసి సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నేరుగా నిల్వ చేసే చర్యలు చేపడుతున్నారు. అయితే ఇది తాత్కాలిక పరిష్కారమే తప్ప మూల సమస్యకు పరిష్కారం కాదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ గోదాములను అద్దెకు తీసుకుని నిల్వ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయిన ప్పటికీ ధాన్యం ఎగుమతి వేగం పెరగకపోతే పరిస్థితి అదుపుతప్పే ప్రమాదం ఉందని వ్యవసాయ, మార్కెటింగ్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

**మరో వారం రోజుల్లో వర్షాల హెచ్చరిక...**

వాతావరణ శాఖ సూచనల ప్రకారం మరో వారం రోజుల్లో రాష్ట్రంలో ప్రీమాన్సూన్ ప్రభావం పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసిపోతే భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పండించిన పంట చేతికొచ్చే దశలోనే నష్టపోయే పరిస్థితి నెలకొంటుందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.రైతాంగంలో పెరుగుతున్న అసహనం..ధాన్యం కొనుగోలు చేశామంటున్నారు.. కానీ తరలించడం లేదు. మేము కేంద్రాల చుట్టూ తిరుగుతున్నాం. వర్షం వస్తే మా పంట పూర్తిగా పాడవుతుందిఅంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మండలాల్లో రైతులు ఆందోళనలకు సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే రహదారులపై ధాన్యం బస్తాలతో నిరసనలు చేపట్టే అవకాశముందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.తక్షణ చర్యలపై డిమాండ్..జిల్లాలో నెలకొన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జనగామ జిల్లాకు కేటాయించిన 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలింపుపై వెంటనే స్పష్టత ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైస్ మిల్లుల జాబితాను అత్యవసరంగా ఖరారు చేసి ప్రత్యేక లారీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.అలాగే కేంద్రాల వద్ద అదనపు టార్పాలిన్లు, తాత్కాలిక షెడ్లు, భద్రతా సిబ్బంది ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. పరిస్థితి చేయి దాటకముందే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తుమ్మలపెనపహాడ్‌లో దారుణ ఘటన

### మొదటి పేజీ తరువాయి..



భర్త మృతి చెందడంతో పాటు సంతానం లేకపోవడంతో తన చెల్లెలి వద్ద నివసిస్తోంది. తనను చూసుకుంటున్న చెల్లెలికి తన పేరున్న రెండు ఎకరాల భూమిని ఇస్తానని అంజమ్మ చెప్పడంతో కుటుంబంలో వివాదాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో అక్క, తమ్ముడు సురుగి సైదులు మధ్య భూ తగాదాలు ముదిరినట్లు, సమాచారం. సోమవారం ఉదయం అంజమ్మ కరువు పనులకు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన, సైదులు, పదునైనకత్తితో, విచక్షణా రహితంగా దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన అంజమ్మ అక్కడికక్కడే రక్తపు మడుగులో మృతి చెందింది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ నరసింహ స్వయంగా ఘటన స్థలాన్ని పరిశీలించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ ఆధారాలు సేకరించాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భూ సంబంధిత వివాదాలు ఉంటే చట్టపరంగా, పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు, హత్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. గతంలో గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో భూ తగాదాలకు సంబంధించిన హత్య కేసులో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడిన విషయాన్ని గుర్తు చేశారు.నిందితుడు సైదులుపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్సైలు మహేష్, ఐలయ్య, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువతతో పర్యాటక రంగానికి కొత్త ఊపు

### కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నేపథ్యంలో పర్యాటక శాఖ రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన ప్రచార చిత్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. యువ పర్యాటక సంఘాల కార్యాచరణపై రూపొందించిన ప్రత్యేక ప్రచార చిత్రాన్ని కూడా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మే 18 నుంచి 23 వరకు జిల్లాలో పర్యాటక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, యువతలో పర్యాటకంపై అవగాహన పెంపు, స్థానిక సంస్కృతి, చారిత్రక వారసత్వ పరిరక్షణకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.యువ పర్యాటక సంఘాల ద్వారా విద్యార్థులు, యువతలో పర్యాటక చైతన్యం పెంపొందించి, జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ధనంజనేయులు, జిల్లా ప్రజాసంబంధాల అధికారి అరుంధతి, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకురాలు అలివేలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా వారోత్సవాలు
## యోగా, మారథాన్ ర్యాలీ నిర్వహణ

కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త,



మండల కేంద్రంలో క్రీడా వారోత్సవాలు (స్పోర్ట్స్ వారోత్సవాలు) ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా విద్యార్థులు, యువతకు యోగా, మారథాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, విద్యాధికారి అంబటి అంజయ్య, మండల పరిషత్ అధికారి స్వరూపారాణి హాజరయ్యారు. వారితో పాటు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రీడలు, శారీరక శ్రమ మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతో తోడ్పడతాయని ఈ సందర్భంగా ఎంపిడిఓ పేర్కొన్నారు.

## నవ్య మృతి పట్ల సంతాపం తెలిపిన ప్రభుత్వ విప్

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 18



అమెరికాలో రోడ్డు ప్రమాదంలో, చెర్వుగట్టుకు చెందిన నవ్య మృతి చెందగా విషయం తెలుసుకుని ఆమె కుటుంబ సభ్యుల్ని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. సోమవారం నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన గడుసు నవ్య అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ్య మృతి ఎంతో బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, దేవాలయ ఛైర్మన్ వరాల రమేష్, గాయం శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు సట్టు సత్తయ్య, గడ్డం పశుపతి ఎస్.కె సమ్మద్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ ఇడుకుళ్ళ సంపత్, జిల్లా మహేష్ తదితరులు ఉన్నారు.

## తాళ్లూరి నిర్మల మృతదేహానికి ఎమ్మెల్యే సామేల్ ఘన నివాళి



**శాలిగౌరారం, ప్రభాత వార్త, మే 18,** శాలిగౌరారం మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళీ సతీమణి తాళ్లూరి నిర్మల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి నిర్మల పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి భర్త మురళీని పరామర్శించి, ఓదారుస్తూ మనోధైర్యం చెప్పారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఉన్నారు.

## ఘనంగా స్వామి వారి సన్నిధిలో సుదర్శన హోమం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 18



నార్కట్పల్లి మండలం గోపాలపల్లి గ్రామంలో భక్తులకు బంగారంగా కొలువై ఉన్నటువంటి శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాల స్వామి, శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోహిణి నక్షత్రం ను పురస్కరించుకొని ప్రతి నెల నిర్వహించేటువంటి శ్రీ సుదర్శనహోమం కార్యక్రమాన్ని ఆలయ వేద పండితుల వేదమంత్రాల మధ్య, భక్తుల హరినామ స్మరణ మధ్య ఘనంగా నిర్వహించారు. సుదర్శన హోమంలో పాల్గొన్న, వీక్షించిన, ఈతి బాధలు తొలగిపోతాయన్న నమ్మిక తో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి సన్నిధిలో చేరుకొని వేసవి తాపాన్ని కూడా లెక్కచేయకుండా సుదర్శన హోమం లో పాల్గొన్నారు.

## రేపటినుండి "యువ ఆపద్ ధర్మ" ఎన్సిసి క్యాడెట్ లకు శిక్షణ.

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 18



ఎన్సిసి 31వ బెటాలియన్ నల్లగొండ, ఆధ్వర్యంలో జరగనున్న యువ ఆపద్ ధర్మ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి మాత్మ గాంధీ యూనివర్సిటీ ఆతిథ్యం ఇవ్వనుంది. వారం రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణలో ఎన్సిసి క్యాడెట్ల పాత్ర, సమాజాన్ని సమాయత్త పరచడానికి కావలసిన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 300 మంది ఎన్సిసి క్యాడెట్లుతోపాటు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ మరియు ఇంటిగ్రేటెడ్ ఫార్మసీ విభాగాల 50 మంది క్యాడెట్లు సైతం ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కార్యక్రమానికి సహకరించి విద్యార్థులకు, సదుపాయాలు కల్పించిన ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డిలకు 31 బెటాలియన్ టీఎం లక్షారెడ్డి, కళ్ళం శ్రీధర్ రావు, కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లను సుబేదార్ మేజర్ మాధవరావు, కొమ్ము మల్లయ్య ఆర్మీ ఆఫీసర్ తో పాటు ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ మఛ్చేందర్ పర్యవేక్షించారు .

## కార్తీక్ మృతి పట్ల సంతాపం

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 18

మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు ఆకారపు కార్తీక్ అనారోగ్యంతో మృతి చెందారు . విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి కార్తీక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గుంటి నరేష్, బాలం బిక్షం, దాసోజు నరసింహాచారి, దాసోజు హరిశంకర్ గారు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,



## నేరాలు-దారుణాలు

## అప్పుల తీర్చలేక.. ఉరేసుకొని రైతు ఆత్మహత్య

చిట్యాల రూరల్, మే 18, ప్రభాతవార్త :



చేసిన అప్పులు తీర్చే మార్గం లేక.. రైతు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి.. వనిపాకల గ్రామానికి చెందిన రైతు శిరసనగండ్ల వెంకన్న (57)కి నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. పత్తి, వరి పంట సాగు చేశాడు. పెట్టుబడి కోసం నివాస గృహంపై ఓ ప్రైవేట్ ఫైనాన్స్ వద్ద రూ. 5లక్షలు, ఇతరుల దగ్గర రూ.3 లక్షలు అప్పు చేశాడు. పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో చేసిన అప్పులు పెరిగిపోవటంతో ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది, ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులంతా నిద్రపోయిన అనంతరం తన ఇంట్లోని రేకుల గదిలో ఇనుపరాడుకు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇంటి పెద్ద మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు సంతానం. మృతుడి భార్య శిరసనగండ్ల సైదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ పేర్కొన్నారు.

## ఈనెల 20న మెడికల్ షాపులు బంద్

తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన నార్కెట్ పల్లి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ..



**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త మే 18** ద ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు, ద తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్. ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎస్ఐ కి సోమవారం నాడు మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం నార్కట్ పల్లి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ గౌరవ అధ్యక్షుడు గర్దాస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నార్కెట్ పల్లి పట్టణం మరియు మండల అన్ని గ్రామాలలో, బుధవారం అనగా 20 మే 2026 బుధవారం రోజున, ఒకరోజు మందుల షాపుల బంద్ నిర్వహిస్తున్నాం కావున వినియోగదారులు తమతో సహకరించి తదనుగుణంగా మందులు కొనుగోలు చేసుకోవాలని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఆన్లైన్ మందుల అమ్మకాలు, కార్పొరేట్ చైన్ ఫార్మసీలు చేస్తున్న భారీ డిస్కౌంట్ వల్ల సాధారణ రిటైలర్ హోల్సేల్ కెమిస్టు తీవ్రంగా నష్టపోతున్నారని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది అని ఆయన అన్నారు. ఫార్మా రంగంలో లాభాల మార్జిన్ చాలా అద్భుతంగా ఉంటుందని ఇలాంటి పరిమితంగా ఆన్లైన్ సంస్థల ఇచ్చే డిస్కౌంట్లకు తట్టుకొని దేశవ్యాప్తంగా లక్షలాదిమంది చిన్న మధ్యతర వ్యాపారులు ఏదోకపోవడం కష్టంగా మారిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోనార్కెట్ పల్లి మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, అధ్యక్షులు సరాబు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి బిక్షం, కోశాధికారి మిర్యాల నాగేష్, నాగాచారి, పాల్గొన్నారు.

## పారదర్శక పాలనకు ప్రాధాన్యం. జిల్లా ఎస్పీ



**ఆలేరు, మే 18 (ప్రభాతవార్త):**

పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ అన్నారు. సోమవారం ఆలేరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా క్షేత్రస్థాయిలో స్టేషన్ పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణకు సంబంధించిన పలు విభాగాలను ఎస్పీ నిశితంగా తనిఖీ చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే పౌరకేంద్రిత పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరిశీలిస్తూ రిసెప్షన్ డెస్క్, ఫిర్యాదుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను వెంటనే నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రైమ్ రికార్డులు, పెండింగ్ దర్యాప్తు ఫైళ్లు, బ్లూ కోల్ట్స్ మరియు పికెట్స్ పనితీరు లాగ్లను పరిశీలించారు. మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలపై జరిగే నేరాలకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. తనిఖీ అనంతరం సి.ఐలు, ఎస్.ఐలు, కానిస్టేబుళ్లతో సమావేశమైన ఎస్పీ పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ఎస్పీ సూచనలు ఇవే.. సమస్యాత్మక ప్రాంతాల్లో రాత్రిపూట పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలి. అవినీతి, విధుల్లో నిర్లక్ష్యం, ఎఫ్ఐఆర్ నమోదు ఆలస్యం చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర నియంత్రణలో ఫంక్షనల్ వర్టికల్ సిస్టమ్స్, ఫింగర్‌ప్రింట్ టెక్నాలజీ, సీసీటీవీ నెట్వర్క్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ అక్షాంశ్ యాదవ్ స్పష్టం చేశారు. అలాగే ఆలేరు చెక్‌పోస్ట్‌ను సందర్శించి, వెళ్లే ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి, ఎస్ ఐ వినయ్, ఏ ఎస్ ఐ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సీట్ బెల్ట్ పెట్టుకుంటే ప్రమాదాలను నివారించవచ్చు



**యాదగిరిగుట్ట మే 18, (ప్రభాత వార్త )**

:ఫోర్ వీలర్ వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడం మర్చిపోవద్దని యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ సీఐ ఎల్లగొండ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక డ్రైవ్ గా సీటు బెల్ట్ దాని ఉపయో గాలు వాహనదారుల కు తెలియజేశారు. సీట్ బెల్ట్ పెట్టుకున్నట్లయితే ప్రమాదం జరిగినప్పుడు ఎయిర్ బ్యాగ్ ఓపెన్ అవుతుందని ఫలితంగా ప్రమాద తీవ్రత నుండి బయటపడవచ్చు అని ఆయన తెలిపారు. లక్షలు పెట్టి కార్లు కొన్న సీటు బెల్టు ఉపయోగించకుంటే ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా వాహనంలో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని అన్నారు. ఎవరైతే సీటు బెల్టు పెట్టుకోకుండా ప్రయాణిస్తున్నారో వారికి జరిమానా కూడా విధించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ దేవేందర్ ఎస్సై, సలీం, హనుమంతు, వెన్నెల, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:**

నడిగూడెం గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా జక్కిసాయి వంశీకృష్ణ ను కారుణ్య నియామకం కింద నియమించారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నియామక పత్రాన్ని వంశీకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి



**చిలుకూరు మే 18, ప్రభాతవార్త :**

ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు ద్వారానే పాలక మండలి నియమించాలని నామినేటివ్ పాలకమండలి నియమించడానికి వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో ధృవకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం దొడ్డ వెంకటయ్య మాట్లాడుతూ నామినే నామినేట్ వ్యవస్థకు చట్టబద్ధత లేదన్నారు, రాజ్యాంగంలో ఆర్టికల్ 243 జెడ్ హెచ్ ప్రాథమిక సంఘాల కు ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు జరిపి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కృష్ణయ్య, ఎరగని నాగయ్య, కొండ శేషయ్య, సైదులు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వెర్రిపోతుల గూడెంలో దేవాలయంలో చోరీ

**చిలుకూరు మే 18, ప్రభాతవార్త :**

చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలోని దేవాలయాలలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలోని గౌడ సామాజిక వర్గ ఆరాధ దైవమైన కంట మహేశ్వర స్వామి దేవాలయంలో తాళాలు పగలగొట్టి హుండీలో ఉన్న నగదు చోరీ చేశారు, సుమారుగా వాటి విలువ 10000 ఉంటుందని తెలిపారు, ఈ ఉండి తో పాటు పక్కనే ఉన్న కనకదుర్గమ్మ గుడిలో కూడా దుండగులు చోరీకి ప్రయత్నించారని గ్రామస్తులు తెలిపారు, దేవాలయ చోరీపై పోలీసులు నిగ పెట్టాలని కంతమహేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సురగాని వెంకటేశ్వర్లు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మృతుని కుటుంబానికి సాయం

**రాజాపేట మే 18 ప్రభాతవా**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రేణికుంట గ్రామ వాసి బొడ్డు అరవింద్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించిన మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు కుటుంబానికి 15, 500 రూఖిఖి ఆర్థిక సహాయం అందించారు .

## ఇన్చార్జి ఎంపీడీవోను సన్మానించిన మహేష్

**రాజాపేట మే 18 ప్రభాతవా**

రాజాపేట మండల ఇంచార్జ్ ఎంపీడీవో ఇన్నా రెడ్డి ని మంగళవారం ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ మంగళవారం కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, ఎండి ఖలీల్, గృహ నిర్మాణ శాఖ ఏఈ, వివేకానంద, కంప్యూటర్ ఆపరేటర్లు, దీకొండ గణేష్, నరేష్, రాజపేట మండలం సెక్రెటరీలు.. జమీల్, పవన్, ఇంజ దేవమని, మమత, కాల్వపల్లి సెక్రటరీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## నాయకుల సంతాపం

**నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సీనియర్ ఆర్ఎంపీ డాక్టర్ కృష్ణ మృతి పట్ల నాయకులు సంతాపం తెలిపారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజు తదితరులు మృతుడి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందటం బాధాకరం అన్నారు. గ్రామస్తులకు మంచి వైద్యాన్ని అందించి అందరి మన్నలను పొందారని అన్నారు. వైద్యుడిగా ఆయన చేసిన సేవలను మర్చిపోలేరు అన్నారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగయ్య, మహేందర్, శ్రీకాంత్, గంగరాజు, మామిడి రామకృష్ణ, దినేష్, కమలాకర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీను, గోపీనాథ్, రియాజ్, పందిరి వెంకటరెడ్డి , పల్లపు నాగేశ్వరరావు, కాసాని వెంకన్న, పుల్లయ్య, ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పందిరి వెంకటరెడ్డి, అర్జున్, నజీర్, వెంకటేష్, రంగయ్య, తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ కృష్ణ మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మృతుని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అనంతుల మహేష్, నూనె నాగన్న, దాసరి శ్రీను, ఎస్కే. జలీల్, కన్నబోయిన మురళీకృష్ణ, మేకల వీరబాబు, బడేటి శ్రీనివాస్ , రఫీ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## మే 20న మెడికల్ షాపుల బంద్...

**.... కోదాడ, మే 18, ప్రభాతవార్త :**



ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆన్లైన్ ద్వారా వివిధ కంపెనీలు మందులను విక్రయించడం ద్వారా స్థానిక మెడికల్ షాపుల యజమానులు నష్టపోతున్నారంటూ ఆల్ ఇండియా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈనెల 20 బుధవారం మెడికల్ షాపుల బందును నిర్వహిస్తున్నట్లు కోదాడ కెమిస్ట్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. వివిధ కంపెనీలు ఆన్లైన్లో ప్రిస్క్రిప్షన్ తో సంబంధం లేకుండా వెరిఫై చేయకుండా మందులను విక్రయించడమే కాకుండా భారీ డిస్కౌంట్ లను అందిస్తుండడంతో స్థానిక దుకాణదారులు భారీగా నష్టపోతున్నామని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 12 లక్షల కు పైగా ఉన్న మెడికల్ షాపులు బందును పాటించనున్నట్లు ఆయన తెలిపారు. బిపి, షుగర్ లాంటి అత్యవసర మందులు అవసరమైన వారు ఒక రోజు ముందే తమకు కావలసిన మందులను కొనుగోలు చేసి పెట్టుకోవాల్సిందిగా ఆయన కోరారు...

## ఘనంగా గంగ దేవమ్మ పండుగ వేడుకలు

**త్రిపురారం,మే 18. ప్రభాతవార్త:.**

మండలంలోని కంపాలపల్లి గ్రామంలో సోమవారం యాదవుల ఆరాధ్య దైవం గంగా దేవమ్మ ( గంగా జాతర ) పండగ వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవులు గజ్జె ల లాగులు బే రిల మూతలతో బోనం గంపలెత్తుకొని మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల పండగల నిర్వహణతో సంస్కృతి, సంప్రదాయాలు ప్రజల్లో ఐక్యతను చాటుతాయన్నారు. ఈ కార్యక్రమంలో



పెద్ద దేవులపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు బైరం కృష్ణ,మజ్జిగపు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్, చిమట మ ట్టయ్య, ఎలక్షన్ రావు, నగిరి శ్రీనివాస్, పద్మాకర్, కోటిరెడ్డి, పోలగాని వెంకటయ్య, సాయిలు, శేఖర్, కృష్ణయ్య, అంజయ్య తదితరులున్నారు.




## మానసి కొల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయి

**త్రిపురారం,మే 18. ప్రభాతవార్త:**



స్నేహ సంబంధాలు, శారీరక దారుఢ్యం, మానసి కొల్లాసానికి దోహదం చేసే క్రీడలను ప్రోత్సహించాలని ఎంపీడీవో కు న్ రె డ్డి విజయ కుమారి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 18 నుండి 23 వరకు క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడ వారోత్సవాలలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు నాయకులు యోగ, ధ్యానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్రీడల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2కె రన్ నిర్వహించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ఒత్తిడి, ఆందోళనతో యాంత్రిక జీవితం అనుభవిస్తున్న మానవాళి ఆరోగ్యవంతమైన జీవనం కొరకు జీవిత కాలాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైరం కృష్ణ, ఎంఈఓ రామావత్ రవి నాయక్, ఇన్చార్జి ఎంపీఓ వల్లాల శివ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు ఆదాస్ శ్రీనివాస్, జల్లా ఉపేందర్, ఆది కేశవ్, నీలం నాగరాజు, నూనె నిరంజన్, సిబ్బంది ఆరిఫా, కలకొండ శివ తదితరులున్నారు

## పెద్దవూర నూతన ఎస్ఐగా గోపాల్ రావు

**పెద్దవూర, మే 18 ప్రభాతవార్త**



ప్రస్తుతం పెద్దవూర ఎస్సై వై. ప్రసాద్ నల్గొండ విఆర్ కి బదిలీ చేశారు. నల్లగొండ వన్ టౌన్ నందు ఎస్ఐగా విధులు నిర్వహి స్తూ బదిలీపై పెద్దవూర పోలీస్ స్టేషన్ కు ఎస్ఐ గా గోపాల్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. మండలంలోని ప్రజలు సహకరించాలని కోరారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**నిడమనూరు ప్రభాతవార్త మే 18**



మండల కేంద్రానికి చెందిన అట్టెం నరేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడి కుటుంబానికి అండగా మేమున్నామని నిడమనూర్ శ్రీబీళీ లో 199293 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు నరేందర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. మిత్రులందరు కలిసిరూ. 1,22,000/ సేకరించి నరేందర్ కుమారుడైన అభిరామ్ పేరిట పోస్ట్ ఆఫీసులు లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసిసోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబాన్ని చిన్న నాటి స్నేహితులు ఆదుకున్నందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం శ్రీనివాస్ యాదవ్, పాంపాటి ఆంజనేయులు, గుమ్మడి వెల్లి సాయిబాబా, కర్నాటి శ్రీనుకుమార్, జినుకుంట్ల శ్రీనివాస్, కే నవీన్, ఎస్ కే సైదులు, రావిరాల శ్రీను, కొత్త వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## నిడమనూరు నూతన ఎస్సైగా విజయ్ కుమార్

**నిడమనూరు ప్రభాతవార్త మే 18**

నిడమనూరు పోలీస్ స్టేషన్లో సోమవారం నూతన ఎస్సైగా డి. విజయ్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సురేష్ నల్లగొండ విఆర్ కు బదిలీ అయ్యారు. నల్లగొండ విఆర్ నుండి వచ్చిన విజయ్ కుమార్ నిడమనూరులో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నిడమనూరు మండలంలో శాంతి భద్రతల ను కాపాడుతానని ఆయన అన్నారు



## చికిత్స పొందుతూ మృతి

**.. ఆలేరు మే 18 ప్రభాతవార్త :**

ఆలేరుకు చెందిన పులిపలుపుల రాఘవ(20) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు అతని బంధువులు తెలిపారు. ఈనెల 16న రాత్రి సిద్దిపేట జిల్లా చేర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీసాహిత్ అనే ఎంబీబీఎస్ విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు బీటెక్ విద్యార్థులు పులిపలుపుల రాఘవ, కొండోజు అక్షయు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యంకోసం హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చేర్పించారు. అక్షయ్ క్రమంగా కోలుకుంటున్నట్లు సమాచారం

## హాలియాలో యోగా, 2కే రన్ కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, మే 18:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖ సమన్వయంతో హాలియా మున్సిపాలిటీలో సోమవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్లోక పాఠశాలలో ప్రముఖ యోగ గురువు సైదులు యోగాసనాలు సూర్య నమస్కారాలు చేయించారు. అనంతరం ప్రధాన సెంటర్ వరకు 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో యువజన క్రీడల శాఖ వారు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వార్డు సభ్యురాలు మంజుల మృతి


**గుండాల, మే 18 ప్రభాతవార్త**



:గుండాల మండలం రామారం గ్రామంలో ఆదివారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు కె. మంజుల మృతి చెందారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంజుల ఆదివారం ఉదయం తన ఇంటిని కడుగుతున్న సమయంలో మోటార్ నడుస్తున్న విద్యుత్ వైరును తడి చేతులతో ముట్టుకోవడంతో ఒక్కసారిగా తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యారు. దీంతో ఆమె అపస్మారక స్థితికి చేరుకున్నారు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఆమెను మోత్కూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మంజుల మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలు ప్రస్తుతం గ్రామ సర్పంచ్ నూతన పాలకవర్గంలో వార్డు సభ్యురాలిగా కొనసాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంజుల ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మంజుల మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. విద్యుత్ పరికరాలు వినియోగించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచించారు

## గంటను దొంగలించిన హెల్మెట్ దొంగ

**బొమ్మలరామారం మే 18 ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయంలో హెల్మెట్ పెట్టుకుని గంటను దొంగతనం చేసిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయంలో గుర్తుతెలియని దొంగ తన తలకు హెల్మెట్ పెట్టుకొని కట్టర్ సాయంతో గుడిలో ఉన్న గంటలు సుమారుగా 15 కేజీ ల గంటను కట్టర్ సాయంతో గంటకు వేలాడుతున్న స్తున్న చైన్లు కట్ చేసి అక్కడి నుండి పరారయ్యాడు.... దొంగ లుంగీ కట్టుకొని ఒక డబ్బా సాయంతో గంటను పకడ్బందీగా ఎత్తుకెళ్లాడు గుడిలో ఉన్న సీసీ కెమెరాలు దొంగతనం చేసిన వీడియో రికార్డు కావడంతో దొంగతనం బయటపడింది

## యువత క్రీడల వైపు ద్రుష్టిపెట్టాలి

**తిరుమలగిరి సాగర్,మే 18. ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 18 నుండి 23 వరకు క్రీడలు యువజన ఉత్సవాలల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడ వారోత్సవాలలో సోమవారం ఎంపీడీఓ బిక్షం రాజు స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణం లో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో యువత అధికారులు ప్రజా ప్రతినిధులు యోగ, ధ్యానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు శారీరక దారుఢ్యం, మానసి కొల్లాసానికి దోహదం చేసే క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు అదేవిదంగా యువత మాదక ద్రవ్యల బారిన పడకుండా క్రిడలా పట్ల ఆసక్తి పెంచాలి అన్నారు అదేవిదంగా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ సలహాదారు పగడాల సైదులు క్రీడామైదానం లో యువకులచే పాల్గొని ఆటలుఆడారు వారు మాట్లాడుతూ మాట్లాడుతూ నిత్యం ఒత్తిడి, ఆందోళనతో జీవితం అనుభవిస్తు ఆరోగ్యవంతమైన జీవనం కొరకు జీవిత కాలాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు దోహదంచేస్తాయి అన్నారు ఈ కార్యక్రమంలో స్ సెక్రటరీ శేఖర్ ఉపాధ్యాయులు అమృత్తయ్య బత్తుల శ్రీను వెంకటయ్య యువత బ్రాహ్మం నవీన్ రెడ్డి సందీప్ సంపత్ ధనుష్ తదితరులున్నారు

## నాగార్జునసాగర్ విజయపురి టౌన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కే సతీష్

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 18**

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పట్టణ ఎస్సైగా కే సతీష్ నియమితులయ్యారు ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన ఎస్సై ముత్తయ్య బదిలీపై నలగొండ వీఆర్ కి అటాచ్ చేయడం గమనారహం



# ఘనంగా విద్యుత్ కార్మికుల మేడే ఉత్సవాలు

**చండూరు,మే18,ప్రభాతవార్త:**
తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చండూర్ సబ్ స్టేషన్ దగ్గర సోమవారం మేడేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ కోశాధికారి యం.డి.షరీఫ్ పాష మేడే జండాను ఆవిష్కరించినారు.అనంతరం బాణాసంచాలతో మేడే సంబురాలను నిర్వహించుకున్నారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటయ్య మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా నిరంతరం విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని అన్నారు.అలాగే సంస్థలో విద్యుత్ కార్మికులు నిరంతరం కష్టపడి 24



గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని, ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ ల వారీగా ప్రమోషన్లు కల్పించాలని,పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలని,విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరిగి లైన్‌మెన్‌లపై అధిక పని భారం పడుతుందని క్షేత్రస్థాయిలో జూనియర్ లైన్ మాన్ ల పోస్టులు భర్తీ చేసి పనిభారం తగ్గించాలని అన్నారు.విద్యుత్ సంస్థలో పని చేస్తున్నటువంటి కార్మికులందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.డివిజన్ కోశాధికారి షరీఫ్ పాష ఆధ్వర్యంలో జిల్లా నాయకులను,డివిజన్ నాయకులను శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు,డివిజన్ కార్యదర్శి టి.శ్రీనివాసులు,డివిజన్ అధ్యక్షులు రాంబాబు, డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్.బాలు నాయక్,డివిజన్ కోశాధికా యం.డి.షరీఫ్‌పాష ,డివిజన్ జాయింట్ కార్యదర్శి లింగయ్య,డిస్కం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ముత్తయ్య, ,చండూర్ సెక్షన్ లీడర్ షబ్బు పాష,సబ్ డివిజన్ లీడర్ అశోక్,ఎల్లేశం,మున్యంరెడ్డి,దోటి శ్రీను,యం.వెంకన్న,సైదులు,యాసిన్,రమేష్,అద్దంకి వెంకన్న,సురేష్ రెడ్డి,మీటర్ రీడర్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి...

**చింతపల్లి,మే18,ప్రభాతవార్త:**
రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి సూచించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో చింతపల్లి మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆ ధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు.ప్రభుత్వం



ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి క్వింటాలకు రూ.24వందలు మద్దతుధరను పొందాలని, కేంద్రాలకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు కొనుగోలను పారదర్శకంగా చేపట్టాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిందంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో విక్రయించి,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య. మండల వ్యవసాయ అధికారిని శ్రవణ కుమారి,తహసీల్దార్ విజయలక్ష్మి ,డివిజన్ ఆత్మ చైర్మన్ అంగిరేకుల నాగభూషణం,ముచ్చర్ల యాదగిరి,కాసారపు శ్రీను,మార్కెటింగ్ డైరెక్టర్స్ ముషావర్,హనుమనాయక్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, రైతులు,అధికారులు

# అతి తక్కువ వడ్డీతో బజాజ్ ఫైనాన్స్ గోల్డ్ లోన్

**చింతపల్లి,మే18,ప్రభాతవార్త:**
బజాజ్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ ద్వారా అత్యంత తక్కువ వడ్డీ రేట్లతో సులభంగా త్వరగా రుణం పొందవచ్చునని చింతపల్లి బజాజ్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ మేనేజర్ కదారి శివ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు చేతిలో ఉన్న ఆభరణాలే ఆపద్బాంధవుడిలా ఆదుకుంటాయని కష్టపడి కూడబెట్టిన బంగారాన్ని



అమ్ముకోవడానికి మనసు ఒప్పని వారికి గోల్డ్‌లోన్ ఒక అద్భుతమైన వరం అన్నారు.ప్రస్తుతం మార్కెట్‌లో పసిడి ధరలు ఆకాశాన్ని తాకుతున్న తరుణంలో,మీ వద్ద ఉన్న నగలకు గరిష్ట విలువను అందించేందుకు బజాజ్ ఫైనాన్స్ సిద్ధమైందన్నారు.అత్యంత తక్కువ వడ్డీ రేట్లతో సులభంగా,త్వరగా రుణం పొందవచ్చునని,గోల్డ్ లోన్ వడ్డీ రేటు సంవత్సరానికి 9.50 నుండి ప్రారంభం అవుతుందని,మీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి,రూ.5,000 నుండి 2 కోట్ల వరకు త్వరితగతిన రుణాన్ని పొందవచ్చన్నారు,ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గార్లపాటి మనోజ్ కుమార్,వంకుడోతూ భరత్,ఏరియా మేనేజర్ పస్నెం రాము,మల్లె పల్లి బ్రాంచ్ మేనేజర్ జక్కుల శంకర్,మాల్ బ్రాంచ్ మేనేజర్ నర్సింహ,ముచ్చర్ల యాదగిరి, కుంభం శ్రీనివాస్ రెడ్డి,కాసారపు శ్రీనివాస్,చెట్లపల్లి ప్రసాద్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీతో పేదల దాహార్తిని తీర్చడం అభినందనీయం

**కొండమల్లేపల్లి,మే18,ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో దాతల సహకారంతో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి అన్నారు.సోమవారం పట్టణానికి చెందిన ధనలక్ష్మి ట్రేడర్స్ యజమాని బండారు శ్రీకాంత్ చలివేంద్రానికి 100 కేజీల పెరుగు వితరణ చేయగా,ఆయన పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు.ఎండలు రోజురోజుకు మండుతుండడంతో మజ్జిగ పంపిణీ వద్ద ప్రజల రద్దీ పెరుగుతూ ఉంది.దీనికి తగ్గట్టు దాతలు ముందుకు వచ్చి ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని,కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు విస్తరించాలని ఈ సందర్భంగా వేమన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కేఎంపి ఎల్పీ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము,కూన భానుచందర్,దాచేపల్లి నరేందర్, అల్లంపల్లి విజయ్,పి సైదులు,అందుగుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరి వేసుకొని యువకుని మృతి

**కోదాడ, మే 18, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఉరివేసుకొని ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిమిర్యాల గ్రామానికి చెందిన గుడిమెట్ల గోపి( 29) గత 2 సంవత్సరాలు నుండి మద్యానికి బానిస అయి ప్రతి రోజు త్రాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. ఆదివారం ఉదయం సమయంలో మృతుని భార్య రమ్య నల్లబండగూడెం లో తన తల్లి గారింటికి వెళ్లగా,మృతుని తల్లి విజయమ్మ పాలకేంద్రం వద్దకు పాలు పోయడానికి వెళ్లగా ఇంటిలో ఎవరు లేని సమయం చూసి మృతుడు తన ఇంటిలో బెడ్ రూం లో ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకున్నాడు. ఈ లోపు తల్లి విజయమ్మ ఇంటికి వచ్చి బెడ్రూంలో చూసేసరికి కుమారుడు ఫ్యాన్ కి వేలాడుతుండడంతో స్థానికుల సహాయంతో కోదాడలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించడంతో ఖమ్మం హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి గుడిమెట్ల విజయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.




## వర్షపు నీరు వృధా కాకుండా కాపాడుకోవాలి



**చండూరు రూరల్,మే18,ప్రభాతవార్త:**
చండూరు మండలంలో గల బంగారిగడ్డ గ్రామంలో జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళాజాత బృందాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలలో సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా నీటి సంరక్షణ,వర్షపు నీటి నిల్వ పద్ధతులు,ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అర్థమయ్యేలా చైతన్య పరిచారు.అనంతరం ఎంపిడివో యాదగిరి మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదల,వర్షపు నీటిని సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని,జలశక్తి అభియాన్ ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి,వర్షపునీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు.ప్రతి ఇంటి పరిధిలోనూ,ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నీటి పొదుపు పద్ధతులను పాటించాలని తెలిపారు.గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు నీటి సంరక్షణపై పంచాయతీ పాలకవర్గాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు.ఉపసర్పంచ్ మహబూబ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరు ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలి అన్నారు.అదేవిధంగా చెట్లను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బంగారిగడ్డ గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు,వార్డు సభ్యులు,ఏపీఎం యాదయ్య,ఎంపీవో కోటి,ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన క్రీడా యువజన వారోత్సవాలు




**చండూరు,మే18,ప్రభాతవార్త:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 18నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే క్రీడా యువజన వారోత్సవాలలో భాగంగా సోమవారం చండూరు మున్సిపల్‌లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి,ఎంపీడీవో బి.యాదగిరి పాల్గొని మాట్లాడుతూ యువత,విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి క్రీడల పట్ల అవగాహన పెంచడం, యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్లు,చండూరు పట్టణ యూత్,వాకర్స్,విద్యార్థులతో మొదలై ధ్యానం,యోగ,కార్యక్రమాలు,అదేవిధంగా చండూరు మెయిన్‌రోడ్ వెంట 2 కె రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటకం రమేష్,తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్,పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లిలో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని భీమ్ ఆర్మీ వినతి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 18**

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్‌కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు ఆయనను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, నార్కట్‌పల్లి మండలంలో సుమారు 80 శాతం మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నారని, సరైన రవాణా సౌకర్యం లేకపోవడం, తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఫలితంగా పలువురు విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో అదనంగా మూడు తరగతి గదులు నిర్మించడంతో పాటు, విద్యార్థులకు సరైన టాయిలెట్ సౌకర్యాలు కల్పించాలని వినతి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మారీదు శివకృష్ణ, 6వ వార్డు సభ్యులు బకరం జనార్దన్, ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ రావణ్ మహారాజ్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే జానీ, ఏపీ లింగోటం గ్రామ శాఖ అధ్యక్షుడు మెడబోయిన అశోక్, లింగాల దేవేందర్, ముప్పిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌ఎంపీ వైద్యుడు కార్తీక్ మృతితో గ్రామంలో విషాదం

**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 18**

గత కొంతకాలంగా పాముకాటు తరువాత తీవ్రమైన కాలేయం వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉంది దాతల సహాయంతో చికిత్స చేయించాలను కున్న కుటుంబ సభ్యులకు అతనిని విషాదం మిగిల్చింది. నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు ఆకవరపు కార్తీక్ అనారోగ్యంతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, నిన్న రాత్రి తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్తీక్ మృతదేహానికి గ్రామ ప్రజలు, నాయకులు నివాళులు అర్పించారు. చెరువుగట్టు సర్పంచ్ నేతకని కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు వడ్డే భూపాల్ రెడ్డి, చెరువుగట్టు దేవస్థానం చైర్మన్ వారాల రమేష్, మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేగట్టే నవీన్ రెడ్డి, ఎల్లారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు రేగట్టే సతీష్ గౌడ్ తదితరులు కార్తీక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కలిమెరలో బందర్‌దొడ్డి స్థలంలో మహిళా ప్రాంగణం నిర్మాణంపై బిఎస్పీ అభ్యంతరం

**కట్టంగూరు, మే 18, ప్రభాతవార్త,**

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండలం కలిమెర గ్రామంలో నిరాశ్రయ పశువుల ఆశ్రయ స్థలమైన బందర్‌దొడ్డిని తొలగించి, అక్కడ మహిళా ప్రాంగణం నిర్మించ తలపెట్టడంపై బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కత్తుల కాన్షీరామ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇతర గ్రామాల నుండి తప్పిపోయి వచ్చిన పశువులకు, గ్రామంలోని దిక్కులేని జంతువులకు ఎంతో కాలంగా ఆశ్రయంగా ఉన్న స్థలాన్ని కబ్జా చేయడంపై మండిపడ్డారు. కలిమెర గ్రామంలో ఇతర ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నప్పటికీ, కావాలనే పశువుల వసతి స్థలాన్ని ఈ నిర్మాణానికి ఎంపిక చేయడం వెనుక స్థానిక ప్రజాప్రతినిధుల అంతర్గత ప్రయోజనాలు ఏమున్నాయో ప్రజలకు అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో నోరులేని జంతువుల పొట్టకొట్టడం, వాటి ఆశ్రయాలను ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. మహిళా సంక్షేమ భవనం నిర్మాణం కావలసిందేనని, అయితే అంతకంటే ముందుగా అక్కడ ఉన్న పశువులకు ప్రత్యామ్నాయ వసతి సౌకర్యం కల్పించాలని కాన్షీరామ్ డిమాండ్ చేశారు. ఆ ఏర్పాట్లు పూర్తయిన తర్వాతే మహిళా ప్రాంగణ నిర్మాణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ నిర్మాణ పనుల్లో బిల్లులు, మెజర్‌మెంట్లు, నాణ్యత విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పెద్దమనిషి పోతులూరి చారి పాల్గొన్నారు.



# ప్రవీణ్ కుమార్ కి ఘన స్వాగతం

**చిట్యాల, మే 18, ప్రభాతవార్త**



బిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ కు చిట్యాల్లో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నల్లగొండలో జరుగుతున్న రైతు మహాధర్నా కార్యక్రమానికి వెళుతున్న సందర్భంగా చిట్యాలలో ఆయనకు స్వాగతం పలికారు. ఆయన మహనీయుల విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించి, అనంతరం స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మెండే సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, నాయకులు బొబ్బల శివశంకర్ రెడ్డి, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, జిట్ట బొందయ్య, జిట్టా శేఖర్, ఆగు అశోక్, అజీమ్, బొలుగురు సైదులు తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజంతో అభివృద్ధి సాధించగలం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 18** ఆరోగ్యవంతమైన అభివృద్ధి సాధ్యమని నార్కట్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జీడిపప్పులు భరత్ అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన "99వ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం లో క్రీడా ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి సి. హేచ్. రవి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ అధికారి కుకుట్ల నర్సింహ్మా, పీఈటీ శేంబు లింగం యువతను క్రీడల వైపు ప్రేరేపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 2కే రన్, యోగాసనాలు, వాలీబాల్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని క్రీడాకారులు, డైలీ వాకర్స్, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "ఆరోగ్యమైన గ్రామం - అభివృద్ధి చెందిన గ్రామం" అనే లక్ష్యంతో నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ చేపడుతున్న ఈ చర్యలు అభినందనీయమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే వీరేశం

**నకిరేకల్, ప్రభాతవార్త, మే 18,**



నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో, మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. అలాగే కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్లు, హమాలీల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే కొనుగోలు చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాత వార్త ,మే 18,** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడల వారోత్సవాలను పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో సోమవారం ఉదయం నిర్వహించిన మారథాన్ రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. యువత ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు, వ్యాయామం, మారథాన్‌లాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఉద్దేశంతో ఈ మారథాన్ ర్యాలీ నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, నాయకులు, ప్రజలు, క్రీడాకారులు, వాకర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాల పట్ల అప్రమత్తత ఎంతో అవసరం

### జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్





**చిట్యాల రూరల్, మే 18, ప్రభాతవార్త :** ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, తమను తాము రక్షించుకోవడంతో పాటు తోటి వారిని సైతం కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఉందని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ పేర్కొన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించినపుడు అత్యవసర ప్రతిస్పందన, సంసిద్ధత, వ్యవస్థలను బలోపేతంపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు సోమ వారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ శివారులోని వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ ల్యాబ్స్ (సైమడ్ ల్యాబ్స్) లో నిర్వహించిన మాక్ డ్రిల్ ( నమూనా విన్యాసం) కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినపుడు జిల్లా యంత్రాంగాల ప్రతిస్పందన, సంసిద్ధతపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన, సంసిద్ధత కార్యక్రమానికి నల్గొండ జిల్లాను ఎంపిక చేయగా వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ పరిశ్రమలో ఈ నమూనా విన్యాసాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా నిర్వహించిన నమూనా విన్యాసాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు సంబంధిత యాజమాన్యం వెంటనే స్పందించి సహాయక చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అగ్నిమాపక, నీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖల బృందాలు సమయపాలనతో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది పరస్పర సహకారంతో పనిచేస్తే ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించవచ్చున్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ తమను తాము కాపాడుకోవాలన్నారు. ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతి స్పందనతో పాటు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండడం ఎంతో అవసరమని, ఇలాంటి మాక్ డ్రిల్ విన్యాసాలు వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు ఉద్యోగులు, కార్మికులను ఎలా సంరక్షించుకోవాలి, ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గించడంతో పాటు గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఈకార్యక్రమాన్ని హైదరాబాద్ నుంచి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సతీశ్, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సందేశ్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకన్న, కార్మికశాఖ అధికారి అరుణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# అమరుల త్యాగాలే పోరాటాలకు స్ఫూర్తి

### అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ విమల





**శాలిగౌరారం, ప్రభాత వార్త ,మే 18,** అమరవీరుల త్యాగాలు ప్రజా పోరాటాలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి ఆశయ సాధనకై ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క పిలుపునిచ్చారు. శాలిగౌరారం మండలం లోని ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) జనశక్తి సీనియర్ నాయకులు, కామ్రేడ్ నల్ల సోమయ్య 30వ వర్ధంతిని పురస్కరించుకొని అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభకు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగన్న, ఆచార్య కట్ట భగవత్ రెడ్డి లతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కామ్రేడ్ నల్ల సోమయ్య స్మారక స్తూపం వద్ద అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా నల్ల సోమయ్య స్మారక స్థూపనికి, ఆయన కుమారుడు పీడీఎస్యూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నల్ల జగదీష్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా పోషించిన చారిత్రక పాత్రను గుర్తు చేశారు. మట్టి మనుషులను మహాయోధులుగా తీర్చిదిద్దిన గ్రామాల్లో ఇటుకులపహాడ్ గ్రామం ఒకటని పేర్కొన్నారు. సాయుధ పోరాట కాలం నుంచే ఈ గ్రామానికి ప్రత్యేక చరిత్ర ఉందని, దున్నేవానికే భూమి నినాదంతో ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన పోరాటాల్లో అనేక మంది అమరులయ్యారని గుర్తు చేశారు. ఇటుకులపహాడ్ గ్రామం మొదటి నుంచీ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు కేంద్రంగా నిలిచి, గ్రామ ప్రజలను ఏకం చేసి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం నడిపిందన్నారు. నల్ల సోమయ్య ప్రతి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. సిపిఐ(ఎంఎల్) రెసిస్టెన్సీ, సిపిఐ(ఎంఎల్) జనశక్తి పార్టీల్లో కొనసాగుతూ రైతుకూలీ పోరాటాల్లో ప్రజలను కదిలించారని చెప్పారు. కూలీ రేట్ల పెంపు, జీతగాండ్ల సమ్మెలు, సారా వ్యతిరేక ఉద్యమాలు నిర్వహిస్తూ దోపిడి పాలన అంతం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. నిర్బంధాలు, చిత్రహింసలు ఎదురైనా పార్టీని నిలబెట్టారని గుర్తు చేశారు. నల్ల జగదీష్ తన తండ్రి నల్ల సోమయ్య విప్లవ రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడిగా, పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విద్యార్థి సమస్యలపై ఉద్యమించాడని తెలిపారు. దేశంలో దోపిడి, పీడన, అసమానతలు రూపుమాపి కులరహిత సమాజ నిర్మాణం కోసం కుల నిర్మూలన పోరాటాల్లో ముందుండి పోరాడాడన్నారు. నాటి నుండి నేటి వరకు విప్లవోద్యమంలో అమరులైన అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వీరుల సన్నిధి.. సూరుల పెన్నిధి.. అంటూ అమరుల యాదిలో విమలక్క ఆలపించిన పాట శ్రోతలను ఆకట్టుకుంది. అంతకుముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతుకూలీ సంఘం నాయకులు శేషరాజుపల్లి గోపి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమరుల స్మారక కమిటీ నాయకులు పల్స యాదగిరి, రైతుకూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొమ్మకంటి కొమురయ్య, నాయకులు బంటు రామలింగయ్య, అంబటి వెంకటేశం, బెల్లి నాగరాజు, వేముల సూరయ్య, రావుల శీను, బాలస్వామి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాకేష్, బీసీపీ జిల్లా నాయకులు బొల్లికొండ లింగయ్య, పోరండ్ల సైదులు, శీలం స్వామి, అక్కెనపల్లి శ్రీరాములు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ నూతన ఆర్డీవో గా పి.పద్మప్రియ భాద్యతలు స్వీకరణ.

**దేవరకొండ, మే 18, ప్రభాత వార్త :**



దేవరకొండ నూతన ఆర్డీవోగా పి.పద్మాప్రియ సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా,సమర్థవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే దిశగా ఎలాంటి అవకతవకలు జరగకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండలో యోగ, 2కే రన్ నిర్వహణ

### పాల్గొన్న డివిజన్ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు.






**దేవరకొండ, మే 18, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమ వారం రోజు దేవరకొండ ఖిల్లా దుర్గం నుండి మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులతో పాటు డివిజన్ స్థాయి పీఈటీలు వివిధ శాఖల అధికారులు అంగన్వాడీ టీచర్స్ తో కలిసి 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక దృఢత్వా నికి ప్రతిరోజు యోగా తో పాటు రన్నింగ్,వాకింగ్ సాధన చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ఇలా చేయడం వలన చాలా అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్, ఎంఈఓ లు,పీడీలు, పిఈటిలు, కౌన్సిలర్లు, ఎన్విటి, మునిసిపల్ ఫారెస్ట్ ఐ సి డి ఎస్,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు విద్యార్థులు యోగ అభ్యాసం చేయాలి

**చిట్యాల, మే 18, ప్రభాతవార్త** విద్యార్థులు చదువుతోపాటు శారీర దారుఢ్యం కోసం ఫిట్నెస్ కోసం యోగ అభ్యాసం చేయాలి అని ఎంపీడీవో సైతాన్ నాయక్ సూచించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక జడ్పీ హైస్కూల్లో యోగా ఫిట్నెస్ మరియు 2కే రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం అనుముల కోటేష్, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ తదితరులు ఉన్నారు.

# నిరాశ్రయ మహిళకు ఆశ్రయం కల్పించిన పోలీసులు

**వార్త కథనానికి స్పందించిన పోలీసులు**
**ఆకలి... అన్నాథ కథనంతో కదిలిన యంత్రాంగంమోత్కూర్‌లో**
**మానవత్వం చాటుకున్న పోలీసులు నిరాశ్రయురాలికి సురక్షిత ఆశ్రయం కల్పించిన పోలీసులు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ఆకలి... అనాథ అనే శీర్షికతో సోమవారం వార్త దినపత్రికలో వెలువడిన ప్రత్యేక వార్త కథనానికి స్థానిక పోలీసులు స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట ప్రాంతంలో ఉపయోగంలో లేని పబ్లిక్ టాయిలెట్‌ను ఆశ్రయంగా మార్చుకుని జీవనం సాగిస్తున్న నిరాశ్రయ మహిళను పోలీసులు సురక్షిత ఆశ్రయానికి తరలించారు. తన పేరు మనిషాబాయి అని, స్వస్థలం మహారాష్ట్ర అని చెప్పుకున్న ఆ మహిళ గత కొంతకాలంగా మోత్కూర్ పరిసరాల్లో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తోంది. తలదాచుకునే స్థలం లేక చివరకు ఉపయోగంలో లేని పబ్లిక్ టాయిలెట్‌లోనే నివసిస్తున్న విషయం స్థానికంగా



చర్చనీయాంశమైంది. ఈ అంశంపై ప్రచురితమైన ప్రత్యేక కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది. దీనిపై స్పందించిన మోత్కూర్ ఇన్‌స్పెక్టర్ సి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం ఆ మహిళను చౌటుప్పల్ కేంద్రంలోని అనాథ ఆశ్రమానికి తరలించారు. అక్కడ ఆమెకు ఆశ్రయం, ఆహారం, అవసరమైన రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టినట్లు సమాచారం. పోలీసుల ఈ మానవతా చర్యను స్థానికులు అభినందిస్తున్నారు

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పండు**

భువనగిరి రూరల్ మే 18 ప్రభాతవార్త




ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు దాసరిపాండు అన్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పిఏకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతు ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కరిస్తామని అధికారం చేపట్టి రెండున్నర ఏండ్లు అయినప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, నాయకులు పుష్ప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



భువనగిరి రూరల్ మే 18 ప్రభాతవార్త

భువనగిరి పట్టణ కేంద్రంలోని రాంనగర్లో నూతన ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ఏండ్లు గడుస్తున్నప్పటికీ నీటి సమస్య ఉండడంతో స్థానిక కౌన్సిలర్ జాలింగం విగ్నేష్ ఆధ్వర్యంలో సోమవారం మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను గుర్తించి స్థానిక శాసనసభ్యులు కంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, నాయకులు, స్థానికులు చల్ల కిషోర్, పుల్ల శివ, భూషపాక బిక్షపతి, జాలిగం శివ, శివతేజ, దినేష్, సంతోష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి

మోత్కూర్ మే 18 ప్రభాతవార్త



పెట్రోల్, డీజిల్, సిఎన్జి, వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకుడు కౌన్సిలర్ కారుపోతుల వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట ్లాడుతూ. ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరోసారి ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను కేవలం పన్నులు చెల్లించే కీలు బొమ్మలు గా మాత్రమే చూస్తుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, సిఎన్జి , వాణిజ్య ఎల్పీజీ ధరల పెంపు వల్ల మధ్యతరగతి కుటుంబాలు, చిన్న వ్యాపారులు, హోటళ్లు, రవాణా కార్మికులు, రైతులు, దినసరి కూలీలు నష్ట పోతున్నారని తెలిపారు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల ప్రతి నిత్యవసరల వస్తువులు ధర స్వయంచాలకంగా పెరిగి ద్రవ్యోల్బణం మరింత అధికమవు తుందన్నారు. ప్రజల ప్రయోజనాల కంటే ఆదాయం వసూళ్లు, ఎన్నికల రాజకీయాల పైనే బిజెపి ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు. ఈ వైఫల్యానికి పెట్రోలియం మంత్రి వెంటనే బాధ్యత వహించి ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## మానవత్వం చాటుకున్న మోత్కూర్ పోలీసులు

మోత్కూర్ మే 18 ప్రభాతవార్త



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువు కట్ట వద్ద టాయిలెట్స్ కోసం నిర్మించిన దానిని తన ఆశ్రమంగా ఉపయోగించుకొని జీవిస్తున్న మహిళను మోత్కూర్ పోలీసులు అక్కున చేర్చుకొని మానవత్వం చాటుకున్నారు. గత కొద్ది రోజులుగా టాయిలెట్స్ రూమును ఆశ్రమంగా మార్చుకొని జీవనం కొనసాగిస్తున్న అనాధ మహిళపై రాసిన కథనాలకు మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లు చౌటుప్పల్ అనాధశ్రమానికి తన సొంత ఖర్చులతో తరలించి ఆశ్రమంలో చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. తలదాచుకోవడానికి ఆశ్రమం లేక ఇబ్బంది పడుతున్న ఆమెపై పట్టణ ప్రజలు పలుమార్లు వి స్మాయియమ్ వ్యక్తం చేశారు. గత కొద్ది రోజుల క్రితం బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్దనే వంట చేసుకుని జీవిస్తూ ఉండేది ఈ మధ్యకాలంలో టాయిలెట్ రూమ్ నిరుపయోగంగా ఉండడంతో ఆశ్రమంగా చేసుకొని జీవిస్తున్న మహిళపై మోత్కూర్ పోలీసులు చూపించిన మానవత్వం పలువురికి ఆదర్శంగా నిలిచింది

# భువనగిరి వార్త

## నైన్ మందుల వల్ల ప్రజారోగ్యానికి తీవ్రముప్పు

రామన్నపేట, మే18 ప్రభాతవార్త



ఆన్లైన్ మందుల వాడకం వల్ల ప్రజారోగ్యానికి తీవ్రముప్పు వాటిల్లుతుందని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు రమేష్ తెలిపారు. కెమిస్ట్ సమస్యలను పరిష్కారం కోసం నిర్వహిస్తున్న దేశవ్యాప్త నిరసన బంధు చేపడుతున్నట్లు తెలియజేస్తూ సోమవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్కు, మండల తాసిల్దార్ కు ముందస్తు సమాచారం గా వినతిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా రంగాల్లో ఉన్న పలు సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. బందుకు సహకరిస్తూ అత్యవసర విభాగం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా వారిని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పోతరాజు శంకరయ్య అసోసియేషన్ సభ్యులు నరసింహ, కరుణాకర్, సోమయ్య, రాయ్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత

బీబీనగర్,మే17 ప్రభాతవార్త:

మండల పరిధిలోగల రాయరావుపేట గ్రామానికి చెందిన కలకొండ విజయలక్ష్మి మృతిచెందారు. ఆమె మృతి పట్ల చింతిస్తూ వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్, మాజీ ఎంపిటిసి మన్నే బాలరాజు లు సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి 10000/ రూపాయల చొప్పున 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రంగోల్ల సతీస్ 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్కల శివ నాగరాజు, నాయకులు రంగోల్ల సత్యనారాయణ, కలకొండ ప్రకాష్, తల్లం సురేష్, బొర్ర వెంకటేష్, చినాల రాజు, వెంకట్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవి లత**



భువనగిరి రూరల్ మే 18 ప్రభాతవార్త

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవి లత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సోమవారం సందర్శించారు. ఆశ్రమంలో ఉంటున్న వయోవృద్ధులతో చర్చించి ఆశ్రమంలో కల్పిస్తున్న వసతుల గురించి, వృద్ధుల న్యాయపరమైన హక్కుల గురించి తెలిపారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వయోవృద్ధులకు సరైన నీడకై షెడ్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తదుపరి భువనగిరిలోని గ్రేస్ బాలల హోం ను సందర్శించి, ఈ వేసవి సెలవులలో బాలలకు వివిధ స్కిల్స్ లలో శిక్షణ ఇప్పించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు

# క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడ, మే 18. ప్రభాతవార్త:.

సాధనలో యువత సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న వారిని క్రీడల వైపు మళ్ళించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్ ) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 18 నుండి 23 వరకు క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా వారోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడా యువజన వారోత్సవాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిల్లలతో కలిసి యోగ, ధ్యానం 5కే పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం తో పాటు మానసికో ల్లాసాన్ని పెంపొందిస్తాయని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు వసతుల కల్పనతోపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ ధర్మనాయక్, ఎంపీడీవో శేషగిరి శర్మ,



కౌన్సిలర్లు దేశిడీ శ్రీలేఖశేఖర్ రెడ్డి, ఆడోతు అశోక్ నాయక్, 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, పిడిఇ లు కన్నెబోయి వెంకటేశ్వర్లు యాదవ్, బాల్తి వెంకటరత్నం, రాష్ట్ర అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య యాదవ్, కోచ్ రామకృష్ణ, నాయకులు అశోక చారి గూడూరు లక్ష్మణ్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు తదితరులున్నారు

## బెట్టింగులకు బానిసగా మారి అప్పులు



మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త

బెట్టింగులకు బానిసగా మారి అప్పులు... ఆ అప్పులు తీర్చేందుకు చైన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను సోమవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం... ఏపీ లోని మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండలం, ముడివేములకు చెందిన గొట్టిముక్కల నాగ చిన్న వెంకటేశ్వర్లు(22) బెట్టింగులకు బానిసయ్యాడు. ఇందుకోసం రూ. 1లక్ష 20 వేలు అప్పు చేశాడు. అప్పులు తీర్చుటకు చైన్ స్నాచింగ్ లు చేద్దామని నిర్ణయించుకొని తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద మహిళా మెడలో చైన్ లాగి పట్టుబడి జైలుకు వెళ్లి విడుదల అయ్యాడు. అయినా బుద్ధి మారక జనవరిలో నకిరేకల్ లో మహిళ మేడ నుంచి చైన్ స్నాచింగ్ చేసి పారిపోయాడు. అదే తరహాలో ఈ నెల 11న మిర్యాలగూడలోని మందులవారి కాలనీలో వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో 3 తులాల బంగారు పుస్తెల తాడు లాక్కెళ్ళాడు. గుర్తు పట్టకుండా ముఖానికి మాస్క్ టోపీ పెట్టుకొని బైక్ పై పారి పోయాడు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు, సీసీ కెమెరాలు పరిశీలించడంతో పాటు సాకేంతిక పరిజ్ఞానంతో వెతకగా సోమవారం హనుమాన్ పేటలో మరో దొంగతనం కోసం రెక్కి చేస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుని వద్ద నుంచి 24గ్రాముల బంగారు పుస్తెలతాడు, బైక్, సెల్ ఫోన్, టోపీ, మాస్క్ స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును చేదించడంలో ప్రతిభ చాటిన సీఐ నాగభూషణ రావు, హెడ్ కానిస్టేబుల్ రాజారామ్ నాయక్, కానిస్టేబుల్ నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, బి.వీరబాబుగౌడ్, జి.నర్సింహా, బి.ప్రసాద్, జి.రాజ శేఖర్ రెడ్డిలను డిఎస్పీ అభినందించారు.

## 26వరకు పనులన్నీ పూర్తి చేయాలి

మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త

పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ మరమ్మత్తు పనులను ఈ నెల 26లోగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. సోమవారం అధికారులతో కలిసి ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడారు. లబ్ధిదారులు నివసించేందుకు అనుకూలమైన రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు , లైట్స్ వసతులన్ని ఈ నెల 26 లోపు పూర్తి చేసి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి సహకారంతో సరిపడా నిధులు ఉన్నాయని అధికారులు పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో రమణ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు, తహసీల్దార్ పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 6.6 క్వింటల్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త



పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో సన్నిధి రమణ ఇంట్లో 6.6 క్వింటల్ల పీ డీ ఎస్ బియ్యం వన్ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం...విశ్వ స నీయ సమాచారం మేరకు సన్నిధి రమణ ఇంట్లో తనిఖీ చేయగా ఇంట్లో 9 బస్తాలు, ఆటోలో 10 బస్తాలు, స్కూటీ మీద 2 బస్తాల పీ డీ ఎస్ బియ్యం దొరికినట్లు పేర్కొన్నారు. నిందితుడు సన్నిధి రమణ తో పాటు బియ్యం రవాణాకు సహకరిస్తున్న సింహాద్రి పై కేసు నమోదు చేసి ఆటో స్కూటీ సీజ్ చేసినట్లు వన్ టౌన్ సిఐ నాగభూషణ్ రావు తెలిపారు

## గ్యాస్ కోసం వినియోగదారుల ధర్నా

నిడమనూరు ప్రభాతవార్త మే 18





మండలంలో గ్యాస్ కోసం రోజురోజుకు తీవ్రం అవుతున్నాయని సోమవారం గ్యాస్ వినియోగదారులు మండలంలో గ్యాస్ గోదాముల దగ్గర ఉదయాన్నే బారులుకట్టారు. గ్యాస్ సిలిండర్లు లేకపోవడంతో వినియోగదారులకు 45 రోజులు కావస్తున్న ఇవ్వడం లేదని మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ధర్నాకు దిగారు. ఇంటిల్లిపాది గ్యాస్ కోసం వచ్చామని ఎంత చెప్పినా డీలర్లు వినడం లేదని, ఇష్టం వచ్చినట్లుగా ఇస్తున్నారని గ్యాస్ వినియోగదారులు వాపోయారు. గ్యాస్ ఆఫీస్ చుట్టూ ఇంటిల్లి పాది తిరుగుతున్నామని గ్యాస్ లబ్ధిదారులకు బుకింగ్ చేస్తున్న వారికి ఇవ్వకుండా నిర్లక్షయం చేస్తున్నారని వినియోగదారులు అన్నారు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని పోలీసులు వినియోగదారులకు నచ్చజెప్పి పంపించారు. అనంతరం ధర్నా విరమింప చేశారు .ప్రభుత్వం పట్టించుకోని గ్యాస్ బుకింగ్ సీరియల్ ప్రకారం ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

మాడుగులపల్లి, మే 18 ప్రభాతవార్త



మండలంలోని,గజాలపురం గ్రామంలో నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి గ్రామస్తులతో కలసి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆసిస్సులు పొందనాని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మాకంగా నిర్వహించిన జాతర వేడుకలలో గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు,కుల పెద్దలు, గ్రామ పెద్దలు, సర్పంచ్ రోజా, ఉప సర్పంచ్ ఉగ్గిడి సత్య నారాయణల, మాజీ సర్పంచ్ భారీ కొండయ్య ల సమక్షంలో జాతరను నిర్వహించగా,భక్తి శ్రద్దలతో భక్తులు మొక్కులు చెల్లించుకోగా,పరిసర ప్రాంతల నుంచి వచ్చిన అనేక మంది భక్తులు జాతరలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు

## ఉద్యమకారులందరిని ప్రభుత్వం గుర్తించాలి



మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త

తొలి దశ,మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి తగిన గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డాక్టర్ రాజు, మారం శ్రీనివాస్, తాళ్లపల్లి రవి, మాలోతు దశరథ నాయక్ లు కోరారు. సోమవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు కేశవరావు, అద్దంకి దయాకర్, రాములు నాయక్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారికి ఉద్యమం ఉధృతం కావడానికి కారకులైన ఉద్యమకారులందరిని గుర్తించి తగిన ప్రోత్సాహంతో పాటు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ ఏర్పాటు చేయడం ఉద్యమకారులను ప్రోత్సహించినట్లేనని అన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి అన్ని వర్గాల ప్రజలు ,ఉద్యమకారులతో చర్చించి ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం నాయకులు, సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అస్లాం, మందసైదులు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బంటు వెంకటేశ్వర్లు ,మాడుగుల శ్రీనివాస్, కళాకారులు దారం మల్లేష్ యాదవ్ ,నకిరేకంటి కిరణ్ కుమార్ ,ఆర్టీసీ ఉద్యోగులు పాండురంగయ్య ,ఇక్బాల్, డేగ వీటి ,కొత్త వెంకటేష్, రేపాల పురుషోత్తం రెడ్డి, తొలి దశఉద్యమకారులు సత్యనారాయణ,విజయకుమార్ ,కృష్ణమూర్తి, గుండు శ్రీరాములు గౌడ్, చిలుకూరి అభినవ్ తదితరులు పాల్గొన్నారు

## పదవి బాధ్యతలు చేపట్టిన సహకార సంఘం పాలకవర్గం

నేరేడుచర్ల మే 18 ప్రభాతవార్త



నేరేడుచర్ల సహకార సంఘం పాలకవర్గం సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు, సహకార సంఘాల పదవీకాలం గత డిసెంబర్ నెలలో సహకార సంఘాల పదవి కాలం పూర్తి కాక ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయాలని నిర్ణయించగా పాలకవర్గాలు కోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం తిరిగి పాలకవర్గాలను నియమించేంతవరకు పాత పాలకవర్గాలని కొనసాగాలని హైకోర్టు తీర్పు ఇవ్వగా నేడు నేరేడుచర్ల సహకార సంఘం అధ్యక్షుడుదొండపాటి అప్పిరెడ్డి ఉపాధ్యక్షులు కొప్పుల రాంరెడ్డి డైరెక్టర్లు పోరెడ్డి పద్మ, దేవులపల్లి శంకరాచారి,కట్టా సత్యనారాయణ రెడ్డి, వేముల జయమ్మ, చందమళ్ళ వెంకన్న, నూకల వెంకటరెడ్డి, సపావత్ భీక్యా, కుసుమ శేఖర్ రెడ్డిలు పదవి బాధ్యతలు చేపట్టారు, పదవి బాధ్యతలు చేపట్టిన దొండపాటి అప్పిరెడ్డి ని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరు రాములు, ఇనపాల పిచ్చిరెడ్డి, పొక బత్తినశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ధ్యానంతోనే ఏకాగ్రత పెంపొందుతుంది

నేరేడుచర్ల మే 18 ప్రభాతవార్త



ధ్యానం తోనే ఏకాగ్రత పెంపొందుతుందని మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి అన్నారు, ఆయన సోమవారం స్థానిక పిఎంశ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో క్రీడా శాఖ ప్రణాళికలో భాగంగా యోగ మెడిటేషన్ వాక్ మారథాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు, ప్రతి ఒక్కరూ ధ్యానము యోగ చేయాలని కోరారు, యోగా టీచర్ శృతి ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీవో నాగరాజు, మండల విద్యాధికారిబాలునాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు యువతీ యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

మేళ్ళచెర్వు మే 18 ప్రభాతవార్త:

మండలములోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవరాం జరిగిన బడిబాట, విద్యార్థుల ర్యాలీ, కార్యక్రమాలలో మండల విద్యాధికారి షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ గ్రామములో గల విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నా మని, నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనం, అల్పాహారం, పాఠ్య పుస్తకములు, నోటుపుస్తకములు, ఏకరూపదుస్తులు అన్ని ఉచితముగా అందిస్తున్నామని 10వ తరగతి వరకు విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా ఖర్చులేకుండా అన్ని సౌకర్యాలతో ఉన్నతమైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు అంజలి, నవదీప్, నవీన్ లను సత్కరించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్యయాదవ్, ఇన్చార్జ్ ప్రధానో పాధ్యాయులు నరసింహారావుతో పాటు ఉపాధ్యాయులు, విధార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు


మేళ్ళచెర్వు మే 18 ప్రభాతవార్త:



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూశంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగాశ్రీస్వయంభూశివలింగమునకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబి షేకములు, బిల్వాఅర్చనలు, అన్నాభి షేకం, అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, దైవనామ స్మరణభజనా కార్య క్రమాలు, గుడిసేవలు, అన్నప్రసాదవితరణ, వివిధ పూజా కార్య క్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, పెండ్లి లచ్చయ్య, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

టి యు డబ్ల్యు జే జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు



**గరిడేపల్లి, మే 18, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టియుడబ్ల్యూజే పని చేస్తుందని సూర్యాపేట జిల్లా టియు డబ్ల్యూజే అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు అన్నారు. సభ్యత్వ సేకరణలో భాగంగా మండల కేంద్రమైన గరిడేపల్లి లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పుడు ఏపీయూ డబ్ల్యూజే గా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఉచిత బస్ పాసులు ఇప్పించిన ఘనత ప్రస్తుత టి యు డబ్ల్యూ జే కు దక్కుతుందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండస్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ అమలులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా టియుడబ్ల్యూజే సభ్యత్వాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకుంటే భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో టియుడబ్ల్యూజే సభ్యత్వాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులను కోరారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి ముచ్చర్ల గోపాలకృష్ణ(జి.కె), మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్, మేకపోతుల వెంకటేశ్వర్లు, చాగంటి వీరయ్య, కొలిపాక జగదీష్, మేకపోతుల చంద్రశేఖర్, ఎల్లావుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్యకు సన్మానం



**హుజూర్ నగర్ రూరల్, మే18, ప్రభాతవార్త:** మండలంలోని బూరుగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన మేకపోతుల వెంకయ్య ను గౌడ సంఘం ఆద్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం సన్మానించారు. గ్రామంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో హుజూర్ నగర్ మాజీ కౌన్సిలర్ కారింగుల వెంకటేశ్వర్లు, పోటు సాగర్, బత్తిని వీరప్రసాద్, బంటు బుచ్చిబాబు శాలువా తో సత్కరించి వెంకయ్య భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు .కార్యక్రమంలో గ్రామానికి చెందిన యరగాని నర్సింహారావు, యరగాని మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు .




## బిజెపి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఐ కి సన్మానం

నేరేడుచర్ల మే 18 ప్రభాతవార్త





నేరేడుచర్ల ఎస్ ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ సైదిరెడ్డిని బీజేపీ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేరువేరుగా పూలమాలలతో శాలు వాలతో ఘనంగా సన్మానించారు, ఆయ కార్యక్రమాలలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదశర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులుసంకలమద్దిసత్యనారాయణరెడ్డి, బి జె పి నాయకులు ఉరిమల్ల రామ్మూర్తి,కొప్పులక్ష్మీనారాయణ,దేవిరెడ్డి నాగిరెడ్డి , డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు బట్టు మధు చల్లా ప్రభాకర్ రెడ్డి క్లబ్ కార్యదర్శి ఎస్ కెయూసుఫ్ మాజి అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు బి సైదులు నాయక్ నీలా శ్రీనివాస్ శావయ్య పాల్గొన్నారు

## 108 అంబులెన్స్‌లో ప్రసవం తల్లీ బిడ్డ క్షేమం

హుజూర్ నగర్ రూరల్ , మే 18 ,ప్రభాతవార్త:



ప్రసూతి నొప్పులతో ఇబ్బందులు పడుతున్న మహిళ కు 108 అంబులెన్స్ సిబ్బంది సాధారణ ప్రసవం చేశారు . మహిళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన భీమపంగు ఉషారాణి కి నెలలు నిండటంతో సోమవారం సాయంత్రం ప్రసవ నొప్పులు మొదలయ్యాయి. దీంతో ఆమె కుటుంబ సభ్యులు గ్రామానికి చెందిన ఆశా వర్కర్ ప్రమీల కు సమాచారం ఇవ్వడంతో ఆమె వెంటనే 108 కి సంచారమిచ్చింది . గ్రామానికి చేరుకున్న 108 సిబ్బంది హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రి కి తరలిస్తుండగా లింగగిరి సమీపంలోకి రాగానే ఉషారాణికి నొప్పులు ఎక్కువ కావటంతో పరిస్థితిని గమనించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వాహనాన్ని పక్కకు ఆపి ఈఎంటి బొప్పాని రవి కుమార్ , పైలట్ మామిడి నరహరిలు అంబులెన్స్ లో ని డెలివరీ కిట్ ఉపయోగించి సాధారణ ప్రసవం చేశారు. ప్రసవంలో పుట్టిన నవజాత శిశువు , తల్లికి బేసిక్ ట్రీట్మెంట్ చేసి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన డాక్టర్లు ఇద్దరు పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. అంబులెన్స్ లో డెలివరీ చేసి తల్లి బిడ్డల ప్రాణాలను కాపాడిన పైలెట్ ,ఈఎంటి ల కు మహిళ భర్త గోపి, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వినూత్న నిరసన..

## 27 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేసిన ఎమ్మెల్యే బీర్ల

**ఆలేరు, మే 18 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వినూత్న నిరసన చేపట్టారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సోమవారం ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాదాల వద్ద నుంచి కొలనుపాక సోమేశ్వర ఆలయం వరకు సుమారు 27 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర యాదగిరిపల్లి, వంగపల్లి, రామాజీపేట, పెద్ద కందుకూరు, చిన్న కందుకూరు, బాహుపేట గ్రామాల మీదుగా సాగింది. మార్గమధ్యంలో ఆలేరు మార్కెట్ యార్డు సహా మొత్తం తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. ధాన్యం కొనుగోలు, రవాణా సమస్యలు, హమాలీల కొరత, లారీల అందుబాటు వంటి అంశాలపై ఆరా తీశారు.



కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపులో జాప్యం ఉన్నట్లు గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు తొమ్మిది కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలు సమకూర్చి ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనికి నిరసనగా వచ్చే నెల రోజుల పాటు ఆలేరు నియోజకవర్గ పర్యటనల్లో అధికార వాహనం, ఎస్కార్ట్ వాహనాలను వినియోగించకుండా కేవలం ఎలక్ట్రిక్ స్కూటీల ద్వారానే ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజాన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజి ఎంపీపీ గంధ మల్ల అశోక్, మల్లెల శ్రీకాంత్, బహదూర్ పెట గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అరె ప్రశాంత్, ప్రకాష్ రెడ్డి, బుగ్గ నవీన్, కో ఆప్షన్ మెంబర్ చింతకింది మురళి, ఎం ఎస్ విజయ్, రాజశేఖర్, కుళ్ళ సిద్దులు, నర్సింహులు, సెంటర్ నిర్వాహకులు వస్పరి స్వామి, ఏ ఈ ఓ శివ, తదితరులు పాల్గొన్నారు




## కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువల ద్వారా పలు చెరువులు నింపేందుకు ప్రణాళికలు

**తుర్కపల్లి, మే 18 ప్రభాతవా ర్త**



మండలంలోని కొండాపురం గ్రామం నుండి వెళ్తున్న కొండ పోచమ్మ సాగర్ కాల్వను సోమ వారం నీటిపారుదల శాఖ డీఈ నాగరాజు, ఏఈ లావణ్య పరిశీలించారు. కొండాపురం గ్రామం నుండి తిరుమలపురం ,వీరారెడ్డిపల్లి గ్రామాల చెరువుల ను కాలువల ద్వారా నీటిని నింపేందుకు శాశ్వత ప్రణాళికలను తయారు చేసి చెరువులను నీటితో నింపి ఇక్కడి ప్రాంతానికి రైతులకు సాగునీటిని అందించేందుకు శాశ్వత ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి. కాంగ్రెస్‌నాయకుడు వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు

## కవరే ,సామాజిక సందేశం"

**తుర్కపల్లి, మే 18 ప్రభాతవా ర్త**





వృత్తిని సమాజ హితానికి ఆయుధంగా మలుచుకున్న ఏశాల కృష్ణాస్ ఫోటో కవర్లపై ప్రాణహిత ఫోటో నినాదాల ముద్ర33 ఏళ్లుగా ఫోటోగ్రఫీలో రాణిస్తూనే వినూత్న అవగాహ న"ఒక ఫోటో వెయ్యి పదాలతో సమానం" అన్నది పాత మాట, కానీ ఇక్కడ ఒక చిన్న ఫోటో కవరు వెయ్యి ప్రాణాలను కాపాడే అంత గొప్ప సందేశ వాహకంగా మారుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ ఏశాల కృష్ణ తన వృత్తిని కేవలం జీవనోపాధిగానే కాకుండా, సామాజిక మార్పు కోసం ఒక ఆయుధంగా మలుచుకుంటూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. గత 33 ఏళ్లుగా ఈ రంగంలో కొనసాగుతున్న ఆయన, ఫోటోలు తీసుకోవడానికి వచ్చే కస్టమర్లకు ఇచ్చే పాస్ ఫోటో కవర్లపై సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కరోనా వేళ 'కవర్' తో వినూత్న ఆలోచన కరోనా మహమ్మారి లోకాన్ని అతలాకుతలం చేస్తున్న సమయంలో కృష్ణ ఒక వినూత్న ఆలోచన చేశారు. "బతికి బట్టకట్టాలంటే. మూతికి బట్ట కట్టాల్సిందే" అనే స్లోగన్‌తో పాస్ ఫోటో కవర్లపై మాస్కులు, శానిటైజర్ల ప్రాముఖ్యతను ముద్రించడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఆయన సామాజిక ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. బహుముఖ సందేశాలు.. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా "తలమీదే రక్షణ మీదే" అంటూ హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించడం, "రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి" అంటూ రక్తదానం మరియు అవయవ దానంపై చైతన్యం కల్పించడం వంటివి ఆయన నిత్యకృత్యంగా మార్చుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా "చేతి సంచితో బజారుకు వెళ్దాం ప్లాస్టిక్‌ను తరిమేద్దాం" అంటూ పిలుపునివ్వడంతో పాటు, ధూమపానం, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై కవర్లపై హెచ్చరికలను ముద్రిస్తూ యువతను మేల్కొల్పుతున్నారు. కష్టాలున్నా వెనకడుగు వేయని వైనం సాధారణ పేపర్‌పై ప్రింటింగ్ సులభమే కానీ, అత్యంత చిన్న సైజులో ఉండే పాస్ ఫోటో కవర్లపై ప్రింట్ వెయ్యాలంటే రిస్క్ తో కూడుకున్న పని. ఇందుకోసం ఆయన ప్రత్యేకంగా ఒక ప్రింటర్‌ను కొనుగోలు చేశారు. ప్రింట్ వేసే సమయంలో పేపర్లు జామ్ అవుతున్నా, సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నా లెక్కచేయకుండా 2020 నుంచి పాస్ ఫోటో కవర్లపై ముద్రిస్తూ తన సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. వృత్తిపై గౌరవం.. యువతకు స్ఫూర్తి స్మార్ట్‌ఫోన్ల హవాలో ఫోటోగ్రఫీ రంగం ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రతి క్షణాన్ని మధుర జ్ఞాపకంగా మార్చేది ఒక్క ఫోటో మాత్రమేనని కృష్ణ గట్టిగా నమ్ముతారు. అందుకే ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే, భారత తొలి మహిళా ఫోటో జర్నలిస్ట్ హోమయి వ్యారావాలా చిత్రపటాలను సైతం తన కవర్లపై ముద్రిస్తూ వృత్తి పట్ల తనకున్న అంకితభావాన్ని చాటుకుంటున్నారు. ఎందరో యువతకు ఈ పనిలో శిక్షణనిచ్చి వారి ఉపాధికి బాటలు వేశారు. ఒక సామాన్య ఫోటోగ్రాఫర్ తలచుకుంటే సమాజంలో ఎంతటి మార్పు తీసుకురావచ్చో చెప్పడానికి ఏశాల కృష్ణ ఒక నిలువెత్తు నిదర్శనం.

## ప్రగతి పై ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలి



**రాజాపేట, మే 18 ప్రభాతవార్త**

ప్రగతి నివేదిక ప్రణాళిక ఎప్పటికప్పుడు సిద్ధం చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో అల్లం ఇన్నారెడ్డి కోరారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామాలలోని వివిధ అభివృద్ధి పనులపై గ్రామ కార్య దర్శి ల తో, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో మంచినీటి సౌకర్యం గురించి శానిటేషన్, స్ట్రీట్ లైట్స్ నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, నిర్మాణ ప్రగతి నర్సరీ ల గురించి వేస్ట్ చెత్త జనరేటింగ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కూలీలను పెంచి పనులు త్వరగా చేయుటకు, ఇప్పటివరకు జరిగిన ప్రగతిపై సమావేశము లో చర్చించి ప్రగతి నివేదిక తయారు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఈసీ కరుణాకర్, ఇందిరమ్మ ఇండ్ల ఏఈ వివేకానంద, అదనపు బాధ్యతలు మండల అభివృద్ధి అధికారి అల్లం ఇన్నారెడ్డి లు సమావేశం నిర్వహించినారు.

## కోతుల నివారణకు ఇన్చార్జి ఎంపీడీవోకి వినతి.

**రాజాపేట మే 18 ప్రభాతవా**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం ఇన్చార్జి ఎంపీడీవో అల్లం ఇన్నారెడ్డికి కోతుల బెడద నివారించాలని సామాజిక చైతన్య వేదిక కన్వీనర్ మార్త జగదీష్ బృందం వినతిపత్రం అందజేశారు. కోతుల వల్ల కలుగుతున్న ఇబ్బందులు కష్టాలు నష్టాలను ఆ వివరించారు. వినతి పత్రాన్ని జిల్లా అటవీశాఖ అధికారులకు పంపనున్నట్లు ఇన్నారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోయ మధు, ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్, ఎస్సై ప్రకాష్, ఎ పి. ఓ కర్ణాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సాయి లు, సామాజిక చైతన్య వేదిక కన్వీనర్ మార్త జగదీశ్వర్, మంచాల వీరేశం, వార్డు సభ్యులు అంకతి భాస్కర్, బిళ్ళకుదురు రాజు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చింతల రవి, ఉల్లి రమేష్, జమలాపురం అశోక్, అంకతి ఎల్లయ్య, డాక్టర్ బోగ జ్ఞానేందర్, నరేష్, బాబు, యువకులు స్వచ్ఛంద కార్యకర్తలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాజాపేట లో 2కె రన్

## హై స్కూల్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు



**రాజాపేట మే 18 ప్రభాతవా**

సోమవారం రాజాపేట లో మారథాన్ 2కె రన్ నిర్వహించారు. ఇన్చార్జి ఎంపీడీవో అల్లం ఎన్నారెడ్డి మాట్లాడారు. రాజాపేట లోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు 2కె రన్ సాగింది. ఎంపీడీవో కార్యాలయం వద్ద ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఇన్చార్జి ఎంపీడీవో ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో అల్లం ఎన్నారెడ్డి, సర్పంచి కోయ మధు, ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్, ఎస్సై ప్రకాష్, ఎ పి. ఓ కర్ణాకర్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పంచాయతీ కార్యదర్శి సాయిలు, సామాజిక చైతన్య వేదిక కన్వీనర్ మార్త జగదీశ్వర్, మంచాల వీరేశం, వార్డు సభ్యులు అంకతి భాస్కర్, బిళ్ళకుదురు రాజు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చింతల రవి, ఉల్లి రమేష్, జమలాపురం అశోక్, అంకతి ఎల్లయ్య, డాక్టర్ బోగ జ్ఞానేందర్, పోలీసు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నరేష్, బాబు, యువకులు స్వచ్ఛంద కార్యకర్తలు జర్నలిస్టులు పాల్గొన్నారు. కాగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలకు అధికారులు ఉద్యోగులు ఎక్కువ భాగస్వామ్యం లేకపోవడం, స్పందించకపోవడం పట్ల పలువురు బహిరంగంగానే విమర్శించారు.

## తహసిల్దార్ బృందం సందర్శన

**రాజాపేట మే 18 ప్రభాతవార్త**

బసంతాపూర్ గ్రామంలో ఐకెపి సెంటర్లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారుల ధాన్యం రాసులు వున్నాయని వచ్చిన ఆరోపణలు నిజం లేదని ఐకెపి సెంటర్ లో మహిళా సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న ధాన్యం అవకతవకలకు పాల్పడడం లేదని మహిళా సంఘం నాయకులు స్థానిక రైతులు గ్రామస్తులు అన్నారు, మంగళవారం తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఏపిఎమ్ మురహరి, సిసిలు బసంతపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పూర్తిస్థాయి విచారణ జరిపారు. గ్రామంలో మొట్టమొదటిసారిగా ఐకెపి సెంటర్ రావడంతో కొందరు గిట్టని వారు ఆరోపణ చేస్తున్నారని, స్థానిక సర్పంచ్ మెండు రత్నమాల తెలిపారు. ఇప్పటి వరకు ఐకెపి సెంటర్ ద్వారా కేవలం 4లారీ ల ధాన్యం మాత్రమే రైస్ మిల్ కు తరలింపు జరిగిందని, లారీల కొరత ఉండడం వలన వడ్ల కుప్పలు చాలా నిల్వ ఉండడం తో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

## పెట్రోల్, డిజీల్ ధరల పెంపుపై ఆటోను లాగుతూ సిపిఎం నిరసన



తల్లాడ, మే 18, ప్రభాతవార్త

సిపిఎం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజీల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ ఆటోను లాగుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మోడి ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ పేద, సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పేదల ప్రభుత్వం కాదు దోపిడి ప్రభుత్వం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, రాజబోయిన సైదులు, చల్లా నాగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, మాసారపు లక్ష్మణరావు, పాలపాటి గోవర్ధన్, మేడి వెంకటేష్, షేక్ మక్బుల్, బి. భార్గవ్, మాసారపు రవి, వెంకటేశ్వర్లు, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, సాయన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన చమురు ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి




తల్లాడ, మే 18, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన చమురు ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన తల్లాడలో టియూసిఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ మోడి ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి దేశ ప్రజలపై భారం వేసిందన్నారు. మోడి వేసిన పన్నుల భారాన్ని రద్దు చేయాలని, ప్రజలంతా వ్యతిరేకించాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచి కమిటి నాయకులు రాఘవ, రామకృష్ణ, రమణ, వెంకటేశ్వర్లు, బాబు, కృష్ణ, నారాయణ, బడేమియా తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బారి నుండి మండల ప్రజలను రక్షించండి

నర్సంపేట, మే 18, ప్రభాతవార్త

క్యాన్సర్ బారి నుండి మండల ప్రజలను రక్షించండి ప్రజా వాణిలో ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. సోమవారం నర్సంపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండలాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టి క్యాన్సర్ బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు గిరిగాని సుదర్శన్, రాజశేఖర్‌లు మాట్లాడుతూ అతి పలుచని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, బిర్యానీ కవర్లలో ఘన, ద్రవ వేడి వేడి ఛీటీ ఛీ సాంబార్, ఆహార పదార్థాలు తినడం, త్రాగడం వల్ల జీర్ణ సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయని నిపుణులైన డాక్టర్లు తెలియజేస్తున్నారని వారు అన్నారు. మండలాల్లో ఉన్న ఉన్న ఫంక్షన్ హాల్స్, టెంట్ హౌస్‌లలో సిరామిక్, స్టీల్ గ్లాసులు ఉండేటట్లు తగు చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. వినతి పత్రానికి స్పందించిన ఆర్డిఓ ఉమారాణి మాట్లాడుతూ సంబంధిత మండలాల అధికారులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ కొరకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టుతామని ప్రత్యామ్నాయ మార్గాలు కూడా చూపెట్టి ప్రజా ఆరోగ్యాన్ని రక్షిస్తామని తెలిపారు.

## మద్యం మత్తులో ఉరి వేసుకొని యువకుని మృతి....

.... కోదాడ, మే 18, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చిమ్మిరియాల గ్రామంలో ఉరివేసుకొని ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిమిర్యాల గ్రామానికి చెందిన గుడిమెట్ల గోపి( 29) గత 2 సంవత్సరాలు నుండి మద్యానికి బానిస అయి ప్రతి రోజు త్రాగి వచ్చి కుటుంభ సబ్యులతో గొడవ పడేవాడు. ఆదివారం ఉదయం సమయంలో మృతుని బార్య రమ్య నల్లబండగూడెం లో తన తల్లి గారింటికి వెళ్లగా, మృతుని తల్లి విజయమ్మ పాలకేంద్రం వద్దకు పాలు పోయడానికి వెళ్లగా ఇంటిలో ఎవరు లేని సమయం చూసి మృతుడు తన ఇంటిలో బెడ్ రూం లో ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకున్నాడు. ఈ లోపు తల్లి విజయమ్మ ఇంటికి వచ్చి బెడ్రూంలో చూసేసరికి కుమారుడు ఫ్యాన్ కి వేలాడుతుండడం తో స్థానికుల సహాయంతో కోదాడలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించడంతో ఖమ్మం హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి గుడిమెట్ల విజయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



తుర్కపల్లి, మే 18 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని కూలీలు ఉదయాన్నే వచ్చి త్వరగా పనులను పూర్తి చేసుకొని వెళ్లాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ రమేష్, పంచాయతీ కార్యదర్శి చిక్కుడు రోజా, ఫీల్డ్ అసిస్టెంట్ పాంగల కరుణాకర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## తల్లాడలో 2 కె రన్ విజయవంతం

తల్లాడ, మే 18, ప్రభాతవార్త

తెలంగాణ రైసింగ్ మరియు స్పోర్ట్ అథారిటి తెలంగాణ ఆధ్వర్యంలో తల్లాడలో సోమవారం నిర్వహించిన 2 కే రన్ విజయవంతమైంది. ఆదివారం రాత్రి కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు చేసిన కృషి



ఫలించడంతో శనివారం కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, తల్లాడ కార్యదర్శి ఆర్. హరికృష్ణ ర్యాలీకు అగ్రభాగాన నిలిచి కార్యక్రమం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ పౌరుని నుండి ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉరుకులు, పరుగులతో సాగుతుందని ప్రతి మనిషి శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ పాఠశాల నుండి బయలుదేరిన ర్యాలీ రింగ్ రోడ్డు మీదుగా ఆర్టిసి బస్టాండ్ కొత్తగూడెం రోడ్డు నుంచి తిరిగి జిల్లా పరిషత్ పాఠశాలకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కోటగిరి ప్రవీణ్, తాళ్ళూరి రామారావు, పంచాయితీ కార్యదర్శి ఎస్కె. సిద్దిఖ్ మియా, సత్తెనపల్లి శివ, ఏపూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:

నడిగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కందాల కృష్ణ అనారోగ్యంతో మృతిచెందడం పట్ల ఖమ్మం జాగృతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కేశగని రాజశేఖర్ సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ ససభ్యులకురూ. 5,000ల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో నడిగూడెం ఆర్ఎంపీ , పీఎంపీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దున్న వీరబాబు, అధ్యక్షులు ఏ. శ్రీరాములు, కార్యదర్శి సైదులు, కోశాధికారి వీరబోయిన సైదులు, డి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవ చికిత్స పొందుతూ మృతి....

. ఆలేరు మే 18 ప్రభాతవార్త :



ఆలేరుకు చెందిన పులిపలుపులు రాఘవ(20) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు అతని బంధువులు తెలిపారు. ఈనెల 16న రాత్రి సిద్దిపేట జిల్లా చేర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీసాహిత్ అనే ఎంబీబీఎస్ విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు బీటెక్ విద్యార్థులు పులిపలుపుల రాఘవ, కొండోజు అక్షయు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యంకోసం హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చేర్పించారు. రాఘవ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో రోదనలు మిన్నంటాయి. అవయవ దానం చేసేందుకు రాఘవ తల్లితండ్రులు ముందుకు వచ్చారు. అక్షయ్ క్రమంగా కోలుకుంటున్నట్లు సమాచారం

## కోరుట్లలో జోరుగా క్రికెట్ బెట్టింగ్

### వేలాది రూపాయలను నష్టపోతున్న రోజువారి కూలీలు

### పర్యవేక్షణ కరువు.. పట్టించుకునేవాళ్లే లేరు

### రూ. 1000 కి రూ. 2000




కోరుట్ల, ప్రభాతవార్త :

ఐపీఎల్ సీజన్ నడుస్తుండడంతో కోరుట్ల పట్టణంలో జోరుగా క్రికెట్ బెట్టింగులు సాగుతున్నాయి. క్రికెట్ బెట్టింగ్ లపై కన్నేయాల్సిన పోలీసులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ ఉండడంతో ఈ బెట్టింగులు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పట్టణంలో ముఖ్యంగా రోజువారి కూలీ పనులు చేస్తున్న వారిని టార్గెట్ గా పెట్టుకొని ఈ బెట్టింగులు నిర్వహిస్తున్నారు. బెట్టింగ్లో పాల్గొంటే రూ.1వెయ్యికి రూ. 2000 అంటూ సుమారు 10వేల వరకు బెట్టింగ్లు చేస్తూ కుటుంబాలను ఛిద్రం చేస్తుకుంటున్నారు. ఈ బెట్టింగ్ నిర్వాహకులు కూలీలు ఉండే ప్రాంతానికి వెళ్లి వారి పేర్లపై ఆయా టీమ్లను సెలక్షన్ చేసుకుని వారికి మరుసటి రోజు తెల్లవారుజామున గెలిచిన వారికి డబ్బులు నేరుగా ఇస్తుండడంతో ఇది చూసిన మరి కొంతమంది కూలీలు చేసిన పనికి వచ్చిన కూలీ డబ్బులను బెట్టింగ్ లో పెడుతూ నష్టపోతున్నారు. ఇంత తతంగం జరుగుతున్న ఈ బెట్టింగులపై కనీసం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు అధికారులు. ఈ బెట్టింగ్ల విషయంలో పోలీసులు శ్రద్ధ చూపితే ఈ బెట్టింగులు అరికట్టే అవకాశం ఉంది. ప్రధానంగా లేబర్లని టార్గెట్ చేస్తున్న బెట్టింగ్ నిర్వాహలను పోలీసులు గుర్తించి చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**చౌటుప్పల్, మే 18 మే 18 ప్రభాతవార్త**

ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని జయశ్రీ గార్డెన్‌లో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తహశీల్దార్ వీరాబాయి తో కలిసి వారు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండలం, మున్సిపాలిటీ వ్యాప్తంగా మొత్తం 102 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులకు సంబంధించి 46 మంది లబ్ధిదారులకు,



చౌటుప్పల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 56 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దేప రమ్య రాజు, చింతల ఉమ మహేశ్వరి సాయిలు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## పశువుల అక్రమ రవాణా చేస్తున్న లారీ పట్టివేత

**చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త**

మండలం పంతంగి టోల్ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున భారీగా పశువులను తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారుజామున హెడ్ కానిస్టేబుల్ ఎ. నరేష్, ఏఆర్పీసీ సీతారాం రెడ్డి లు పెట్రోమొబైల్01 వాహనంలో గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. చౌటుప్పల్ భజరంగ్ దళ్ కార్యకర్తలు అందించిన నమ్మదగిన సమాచారం మేరకు పంతంగి టోల్ గేట్ వద్ద చెక్ పోస్ట్ సిబ్బందితో కలిసి పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో చౌటుప్పల్ వైపు వస్తున్న అశోక్ లీలాండ్ లారీని ఆపి తనిఖీ చేయగా అందులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులు, 16 ఎద్దులు మొత్తం 25 పశువులు లభ్యమయ్యాయి. పోలీసులు రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ జలపల్లి



కి చెందిన లారీ డ్రైవర్ ఎండి షఫీ (50) ని అదుపులోకి తీసుకొని విచారించగా ఖమ్మం జిల్లా పనితాపురం సంతలో ఈ పశువులను కొనుగోలు చేసి, హైదరాబాదుకు తరలిస్తున్నామని, ఈ లారీ ఓనర్ ఎండి పాషా అని డ్రైవర్ విచారణలో వెల్లడించాడు. పశువులను అక్రమంగా తరలిస్తున్న లారీని, పశువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లుగా సిఐ జి. మన్మధ కుమార్ తెలిపారు

## చౌటుప్పల్ వార్త

## 214వ ర్యాంకు సాధించిన సంస్థాన్ నారాయణపురం విద్యార్థిని

**సంస్థ నారాయణపురం, మే 18 మే 18 ప్రభాతవార్త**

నారాయణపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గుండమల్ల అక్షిత టీజీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ విద్య కోసం గురుకుల కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించిన ఈ పరీక్షలో అక్షిత 214వ ర్యాంకు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చింది. అక్షిత సాధించిన ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో చదివి ఈ ఘనత సాధించిన అక్షితను ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు



# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండొద్దు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల సమస్యలను అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి అర్జీపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 17 వినతిపత్రాలను ఆర్డీఓ స్వీకరించారు. భూ వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్లు, ఆదాయ, కుల ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాల అమలు, పెన్షన్ల మంజూరు, ఉపాధి హామీ, రేషన్ కార్డులు, సాగునీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను వినిపించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నమోదు చేసి, పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆర్డీఓ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందువల్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యేకంగా రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, విద్యుత్, పౌర సరఫరాలు



తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి ఫిర్యాదుపై నిర్దిష్ట గడువులో నివేదిక సమర్పించాలని, పరిష్కార ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావాలంటే అధికారులు ప్రజల పట్ల సేవాభావంతో పని చేయాలని, కార్యాలయాలకు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆర్డీఓ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఏ.ఓ పి.రాధతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## అందోజు శ్రీనివాసుకు జేఎన్‌టీయూ పీహెచ్‌డీ ప్రదానం

**సంస్థాన్ నారాయణపురం, మే 18 ప్రభాతవార్త**



జ్తవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) సంస్థానాలపురం మండలం జనగాం గ్రామానికి చెందిన అందోజు శ్రీనివాసు తన పరిశోధనా సిద్ధాంత వ్యాసాన్ని విజయవంతంగా సమర్థించి, పీహెచ్‌డీ (డాక్టరేట్) పట్టాను పొందారు. ప్రొఫెసర్ సునీత యాదవ్ పర్యవేక్షణలో ఆయన "ఫిల్మ్స్ ఆన్ సోషల్ రియలిజం ఎ క్రిటికల్ స్టడీ ఆఫ్ అడాప్టేషన్స్ ఆఫ్ పాపులర్ ఇండియన్ ఫిక్షన్ ఇన్ ఇంగ్లీష్ అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన మౌఖిక పరీక్ష (వైవా వోస్) లో పరిశోధక విద్యార్థి శ్రీనివాసు సమర్పించిన వివరణలు, పరీక్షా మండలి ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలు అత్యున్నత ప్రమాణాలతో కూడి ఉన్నాయని నిపుణులు కొనియాడారు. ఈ పరీక్షకు తిరుపతికి చెందిన ప్రముఖ ఆచార్యులు ప్రొఫెసర్ వై. ఎస్. శారద బాహ్య పరీక్షాధికారిగా (ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్) వ్యవహరించారు. చలనచిత్ర అధ్యయన (ఫిల్మ్ స్టడీస్) రంగంలో శ్రీనివాసు చేసిన ఈ పరిశోధన సాహిత్యాన్ని, సినిమాను అద్భుతంగా అనుసంధానించింది. ఆంగ్లంలో వెలువడిన ప్రముఖ భారతీయ నవలల ఆధారంగా, సామాజిక యథార్థవాదాన్ని ప్రతిబింబిస్తూ తెరకెక్కిన చిత్రాలపై ఆయన సమగ్ర విశ్లేషణ చేశారు. వాణిజ్యపరంగా ఘనవిజయం సాధించడంతో పాటు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న నవలా ఆధారిత చలనచిత్రాలను ఈ సిద్ధాంత వ్యాసంలో ప్రధానంగా చర్చించారు. భారతదేశంలో సామాజిక స్పృహ, సాంస్క ృతిక విలువలతో కూడిన చలనచిత్రాల నిర్మాణం మరింతగా జరగాల్సిన ఆవశ్యకతను ఈ పరిశోధన నొక్కి చెప్పింది. మన దేశం స్థానిక చరిత్రలు, జానపద కళలు, పౌరాణిక గాథలకు నిలయమని, ఇటువంటి కథాంశాలతో మరిన్ని వాస్తవిక చిత్రాలను రూపొందించేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని సిద్ధాంత వ్యాసం ద్వారా స్పష్టం చేశారు

## అర్హులైన పద్మశాలి చేనేత కార్మికుల ఆదుకోవాలని డిమాండ్



**ఆత్మకూరు ఎం మే 18 ప్రభాతవార్త**

మండలంలో అర్హులైన ప్రతి ఒక్క పద్మశాలి చేనేత కార్మికులకు జియో టాక్ నెంబరు మోత్కూర్ చేనేత సహకార సంఘంలో సభ్యత్వం కల్పించాలని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జియో కా గు నంబరు చేనేత కార్మిక సంఘం లో సభ్యత్వం లేకపోవడం చాలా బాధాకరమని ఆయన వ్యక్తం చేశారు .చేనేత కార్మికులకు ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆయన వ్యక్తం చేశారు .ప్రభుత్వ పథకాలు చేనేత కార్మికులు దూరమయ్యేలా ప్రభుత్వం చూస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా నాయకులు రేగోటి పాండురంగం సంఘం నాయకులు పాల్గొన్నారు

## మహిళా పై దాడిచేసిన గుర్తు తెలియని దుండగులు

**తిరుమలగిరి సాగర్ మే 18, ప్రభాతవార్త**

: మండలంలో ని కొంపల్లి గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది గాలి పద్మ అనే మహిళపై గుర్తుతెలియని దుండగులు దాడిచేసి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు దొంగిలించబోయే క్రమంలో ఆమె మొడలో గొలుసు తీసి విసిరేయగా గొంతు కోసి పరారైయారు రక్తపు మరకలతో పడిపోయిన మహిళ ని గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గమనించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళ్ల పరిస్థితి విషమంగా ఉండడంతో హాలియా ఆస్పత్రికి తరలించారు హుటా హుటిగా ఘటన స్థలాన్ని చేరుకున్న డి.ఎస్.పి రాజా శేఖర్ రాజు సాగర్ సీఐ శ్రీనివాస్ నాయక్ తిరుమలగిరి సాగర్ ఏస్ ఐ వీరశేఖర్, దాడి వెనుక కారణాలపై దర్యాప్తు చేస్తున్నాం అని త్వరలో పూర్తి వివరాలు తెలియజెస్తామన్నారు ప్రస్తుతం మహిళా పరిస్థితి క్షేమంగా ఉంధి అన్నారు



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం

పాలకీడు, మే,18, ప్రభాతవార్త



పాలకీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో సమగ్ర ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే, గడ్డిపల్లి, శాస్త్రవేత్త డా. పి.అక్షిత్ సాయి రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యతను, మరియు ఇటీవలే గౌరవ భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ప్రజలకు చేసిన విజ్ఞప్తులతో ముఖ్యమైన రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం అవలంబించడం పైన రైతులకు వివరించారు. ముఖ్యంగా భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని తెలిపారు. రైతులు తమ భూముల ఉత్పాదకతను పెంచుకోవాలంటే మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సమగ్ర ఎరువుల వినియోగంలో భాగంగా పచ్చి రొట్ట ఎరువులు, వాడకం వల్ల కలిగే లాభాలను వివరించారు. పచ్చి రొట్ట ఎరువుల వలన భూమి సారవంతం పెరగడం, నేల నిర్మాణం మెరుగుపడడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సమతుల్య ఎరువుల వాడకం మరియు ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో కె.వి.కె. శాస్త్రవేత్త డా. పి. అక్షిత్ సాయి, ఎం.ఏ.ఓ. కళ్యాణ్ చక్రవర్తి, ఏ.ఈ.ఓ. శ్రీకాంత్, గ్రామ రైతులు రాజీవ్ మరియు సురేందర్ రెడ్డి మరియు రైతులు తదితరులు పాల్గొని అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలి

**ఎస్ఐ సైదిరెడ్డి**



**నేరేడుచర్ల మే 18 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనను పాటించాలని ఎస్ఐ సైదిరెడ్డి హెచ్చరించారు. సోమవారం సాయంత్రం మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారి పైన ఉన్న తోపుడు బండ్లు, పండ్లు అమ్ముకుందారులు, ఇష్టారాజ్యంగా రోడ్డుపైన నలిపిన వాహనదారులను ట్రాఫిక్ కులంతరాయం కలగకుండా పక్కకు జరిపించారు, రహదారిపైన అడ్డంగా ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రోడ్డుకు దూరంగా బండ్లు నిలపాలని సూచించారు. రోడ్డుపైకి దేరాలు వేసిన దుకాణ యజమానులు వాటిని తొలగించుకోవాలని, లేదంటే కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ అంత రాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,

## యువజన క్రీడల వారోత్సవాలకు శ్రీకారం

### ములుగులో ప్రారంభమైన ఆరు రోజుల కార్యక్రమాలు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే18:** ములుగు జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 18 నుంచి 23 వరకు వివిధ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్ తెలిపారు. సోమవారం నిర్వహించిన "ఫిట్ యాక్టివ్ తెలంగాణ" మారథాన్, ఫిజికల్ లిటరసీ కార్యక్రమాలకు క్రీడా కారులు, విద్యార్థులు, కోచ్‌లు భారీగా హాజరయ్యారు. సంక్షేమ భవనం నుంచి ప్రారంభమైన రన్ విజయ వంతమైంది. ఈ వారోత్సవాల్లో కెరీర్, నైపుణ్యాభి వృద్ధి, యువ నాయకత్వ సదస్సు, క్రీడా దినోత్సవం, క్లీన్ తెలంగాణ కార్యక్రమాలు, ఉద్యోగ సాధన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, క్రీడా సంఘాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## అంతరాష్ట్ర వలస కార్మికులకు కౌన్సిలింగ్

హుజూర్ నగర్ క్రైమ్ , మే18, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ పోలీసు సర్కిల్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న అంతరాష్ట్ర వలస కార్మికులకు హుజూర్ నగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సి ఐ చరమందరాజు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల్లో ని బేకరీ,టీ స్టాల్సు, ఇటుక బట్టీల లో పనిచేస్తున్న కేరళ, ఒరిస్సా, చత్తీస్ ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన 35 మంది కార్మికులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి స్థానికులతో సత్ప్రవర్తన కలిగి వివాదాస్పద రహితంగా ఉండాలని సూచించారు. వలస కార్మికుల ఆధార్ కార్డుల ప్రకారం పూర్తి వివరాలతో పాటు ఫింగర్ ప్రింట్ లు సేకరించారు. అనంతరం వారిని స్థానిక తహసీల్దార్ బి కవిత ఎదుట బైండోవర్ చేశారు .

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రగతిలో భాగస్వాములు కావాలి

హుజూర్ నగర్ టౌన్, మే 18, ప్రభాతవార్త :



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అభివృద్ధి ప్రగతి లోప్రజలు భాగస్వామ్యం కావాలని పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు . సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దొంగరి వెంకటే శ్వర్లు ని మున్సిపల్ కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజక వర్గంలో వేల కోట్ల రూపాయలతో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గా లకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కోలా నాగేశ్వ ర్ రావు, ధనుంజయ్, పోతుల జ్ఞానయ్య, పోటు ఉపేందర్, పాల దుగు రాజు, గొట్టముక్కల రాము లు, బండి భాస్కర్, గొర్రె వీరబాబు, తుమ్మకొమ్మ అరుణ్ కుమార్ పాల్గొ న్నారు.

## తాగునీటి కోసం వెళ్లి బావిలో పడిన మహిళ గల్లంతు

### గజ ఈతగాళ్లతో వెతుకులాట

**నేరేడుచర్లమే 18 ప్రభాతవార్త** తాగునీటి కోసం వ్యవసాయ బావివద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో మహిళ జారీపడ్డ సంఘటన సోమవారం నేరేడుచర్లలో జరిగింది. ఎస్ఐ సైదిరెడ్డి వివరాల ప్రకారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెదిన నక్క భాగ్యలక్ష్మి(27) తన భర్తతో మొగిలయ్యతో కలిసి సుమారు నెల రోజుల క్రితం జీవాలను మేపటానికి నేరేడుచర్లకు వచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని కమలానగర్ సమీపంలో గల పొర్రెడ్డి వెంకటనారాయణ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జీవాలను మేపే క్రమంలో మంచినీటి కోసం బావి వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు జారీ బావిలో పడిపోయింది, ఆమె భర్త మొగిలయ్య చూసి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.



## రైతులు విత్తనాలను ఎంపిక చేసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలి

చింతలపాలెం, మే 18 (ప్రభాత వార్త) :



రైతులు విత్తనాలను ఎంపికల చేసుకోవడంలో తప్పక జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కె. చంద్రశేఖర్, కె. సాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కు ముందు రైతులు విత్తన రకాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రసాయన ఎరువులు, యూరియా మితిమీరి వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందన్నారు. దాని వలన రైతులు పంట దిగుబడి తగ్గడంతో పాటు ఆర్థికంగా నష్టాల్లో కూరుకుపోతారని అవగాహన కల్పించారు. అలాగే రసాయన పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి విధానాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి డి. సంధ్య, రైతులు మోర్తాల ముత్తారెడ్డి, యర్రబోలు శ్రీనివాస్ రెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, వెంకటప్పరెడ్డి పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చించారు.

## ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా ఈనెల 20న మెడికల్ షాపుల బంద్

### తహశీల్దార్, ఎస్ఐకి వినతిపత్రం అందజేసిన కట్టంగూర్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్



**కట్టంగూర్, మే 18, ప్రభాతవార్త,** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు, తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ (బుధవారం) ఒకరోజు మందుల షాపుల బంద్‌ను నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం నాడు కట్టంగూర్ మండల తహసీల్దార్ ఏ.పుష్పలతతో పాటు స్థానిక ఎస్ఐ మునుగోటి రవీందర్ కి అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు ఆనబత్తుల రవీందర్ మాట్లాడుతూ మే 20 (బుధవారం)న కట్టంగూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మందుల షాపులను పూర్తిగా బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి వినియోగదారులు, రోగులు తమకు అవసరమైన మందులను ముందుగానే కొనుగోలు చేసుకుని సహకరించ చాలని వారు కోరారు. నిబంధనల కు విరుద్ధంగా సాగుతున్న ఆన్‌లైన్ మందుల అమ్మకాలు, కార్పొరేట్ చైన్ ఫార్మసీలు ఇస్తున్న భారీ డిస్కౌంట్ల వల్ల సాధారణ రిటైల్, హోల్‌సేల్ కెమిస్ట్‌లు తీవ్రంగా నష్టపోతున్నారని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఫార్మా రంగంలో లాభాల మార్జిన్ చాలా పరిమితంగా ఉంటుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్ సంస్థలు ఇచ్చే భారీ డిస్కౌంట్లను తట్టుకుని దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది చిన్న, మధ్యతరహా వ్యాపారులు మనుగడ సాగించడం కష్టంగా మారిందని వారు పేర్కొన్నారు. చిన్న వ్యాపారులను సంరక్షించుకునేందుకే ఈ బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు ఆనబత్తుల రవీందర్, నోముల శ్రీనివాస్, చిత్రం నర్సింహా, చిట్టిప్రోలు మురళి, మూడుదుడ్ల రమేష్, బంటు విక్రమ్, తండు రవి, మెట్టు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంట్ భద్రతా చర్యల్లో అప్రమత్తంగా ఉండాలి

**మిర్యాలగూడ,మే 18. ప్రభాతవార్త:.**

థర్మల్ విద్యుత్ లో ప్రధానమైన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో భద్రతా చర్యల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్దగల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం జరిగిన యూనిట్ ని సందర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకుని కంట్రోల్ రూమ్ కి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు. అనంతరం పరిస్థితిని అధికారులతో కలిసి సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలనే ఉత్పత్తి ప్రారంభించిన ప్లాంట్ లోని మూడవ యూనిట్ లో టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంపు వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీకే కా వడం వల్ల మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగిందని అధికారుల అప్రమత్తతతో కంట్రోల్ కేబుల్స్, వాల్స్ దెబ్బతిన్నప్పటికీ ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు. ప్లాంట్ లోని ప్రధాన విభాగాల నిరంతర



పర్యవేక్షణలో భద్రతా చర్యలు పటిష్ట పరిచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజావాణిలో 51 అర్జీలు స్వీకరణ**

**అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:వివిధ సమస్యలపై ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్క ర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డిలతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 51 దరఖాస్తులు ప్రజావాణిలో అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. శాఖల వారీగా అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు అత్యధికంగా 32 అర్జీలు వచ్చాయి. హౌసింగ్ శాఖకు 5, జిల్లా సంక్షేమ శాఖకు 3, మున్సిపాలిటీకి 2, సర్వే ల్యాండ్‌కు 2, గ్రామీణ అభివృద్ధి శాఖకు 2 అర్జీలు అందగా, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, ఇరిగేషన్, చేనేత జౌళి, జిల్లా పరిషత్ శాఖలకు



ఒక్కో దరఖాస్తు వచ్చినట్లు వెల్లడించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థికాభివృద్ధికి మునగ టీ ఉత్పత్తులు దోహదం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. యాదాద్రి ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్‌లో మహిళలు తయారు చేసిన మునగ టీఉత్పత్తిని సోమవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సంప్రదాయ వ్యవసాయంతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో భాగస్వాములు కావడం ద్వారా ఆర్థికంగా మరింత బలపడతారని పేర్కొన్నారు. మునగ ఆకులతో తయారు చేస్తున్న టీ ఆరోగ్యపరంగా ఉపయోగకరమైందని, మార్కెట్‌లో ఇటువంటి సహజ ఉత్పత్తులకు మంచి ఆదరణ ఉందని తెలిపారు. మహిళలు కొత్త తరహా ఆలోచనలతో ముందుకు సాగుతూ తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని సూచించిన కలెక్టర్, మహిళా సంఘాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నతరహా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం



మహిళలు తయారు చేసిన మునగ టీ ఉత్పత్తులను పరిశీలించిన కలెక్టర్ వారి కృషిని అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి.నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రమణా రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మాధవి, జిల్లా అధికారులు, ప్రాసెసింగ్ యూనిట్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

**సూర్యాపేట, మే 18 ప్రభాత వార్త:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, ఫిర్యాదులకు సంబంధించిన వినతులను ఎస్పీకి ప్రత్యక్షంగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓర్పుతో విన్న ఎస్పీ, వాటి పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, ఎలాంటి ఆలస్యం లేకుండా ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**తుర్కపల్లి, మే 18 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని కూలీలు ఉదయాన్నే వచ్చి త్వరగా పనులను పూర్తి చేసుకొని వెళ్లాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ రమేష్, పంచాయతీ కార్యదర్శి చిక్కుడు రోజా, ఫీల్డ్ అసిస్టెంట్ పాంగల కరుణాకర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## ఈనెల 20న మెడికల్ షాపుల బంద్ విజయవంతం చేయండి

**సూర్యాపేట, మే 18, ప్రభాతవార్త:**

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 20న దేశవ్యాప్త మెడికల్ షాప్ లు బంద్ కు పిలుపునివ్వగా దానిలో భాగంగా ఈ నెల 20న సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఒకరోజు మెడికల్ షాపులను బంద్ చేయడం జరుగుతుందని. సూర్యాపేట జిల్లా, పట్టణ, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈనెల 20న బంద్ కు సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ, జిల్లా డ్రగ్ ఇన్స్ పెక్టర్ తో పాటు జిల్లా అధికారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి అనంతరం అసోసియేషన్ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ అక్రమ ఈ ఫార్మసీలు వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదము ఉన్నదని తెలిపారు. కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జి ఎస్ ఆర్ 220 ఈ ను వెంటనే ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫార్మసీలకు సంబంధించిన జి.ఎస్.ఆర్ 817 ఈ నోటిఫికేషన్ ను రద్దు చేయాలని కోరారు. అలాగే కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థల వల్ల చిన్న కెమిస్ట్ లకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఇది ఒక వ్యాపార సమస్యగా చూడవద్దు అని ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించినదని ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. కార్పొరేట్ సంస్థల వల్ల చిన్న ,మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటూ కొన్ని సంవత్సరాలుగా వ్యాపారాల మీద ఆధారపడి జీవిస్తున్న లక్షల కుటుంబాలు జీవన ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఆన్ లైన్ వ్యవస్థను నిర్మూలించాలని ప్రభుత్వాలను కోరారు. బంద్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సూర్యాపేటలో బొడ్రాయి బజార్ లో శ్రీ వినాయక మెడికల్ షాపు , పీఎస్ఆర్ సెంటర్ లో వేదశ్రీ మెడికల్ షాపు, ఎంజి రోడ్ లో కార్తికేయ మెడికల్ షాపు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఒక్కరోజు బంద్ కు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యామ ప్రభాకర్, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముశం హరిప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపగాని గిరి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీనివాస్, కోశాధికారి చందన లింగయ్య, ఫార్మాసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ కోశాధికారి కర్నాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ గుర్తింపు లభించాలి

**తుంగతుర్తి . మే 18. ప్రభాత వార్త:**



ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గుర్తింపు కల్పించాలని ఉద్యమకారుల సంఘం నాయకులు దుద్యాల రవీందర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం కె కేశవరావు కోదండరాం పొన్నం ప్రభాకర్ అద్దంకి దయాకర్ రాముల నాయకులను కమిటీగా నియమించారని అన్నారు. మీరు ఉద్యమకారులను మూడు కేటగిరిలు గా ఉద్యమకారులను గుర్తిస్తున్నారని చెప్తున్నారు అలా చేయకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ గుర్తింపు కల్పించాలని కోరారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులు తమ సమయాన్ని కేటాయించి డబ్బులు ఖర్చు పెట్టి పూర్వ కమిటీలు వేసి జేఏసీ ఆనాడు ఉన్న ఉద్యమ పార్టీ పెళ్లి మేరకు అనేక పోరాటాలు చేశారని అన్నారు.2001 నుంచి 2014 వరకు ఉద్యమంలో భాగస్వాములు ఐ పోరాటాలు నిర్వహించారని అన్నారు